అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :45 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ సోమవారం- 17 - నవంబర్- 2025

# మళ్లీ భారీ వర్షాలు..

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో సోమవారం.. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి.



అమరావతి, నవంబర్ 16: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం వెల్లడించింది.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

పార్కింగ్‌లో ఉన్న కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

ప్రమాదంలో మరో కారు పాక్షికంగా ధ్వంసం

అరగంట శ్రమించి మంటలను

అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది

ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో

ఊపిరి పీల్చుకున్న అధికారులు

ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో

## పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని జనసేన ఆగ్రహం



★ వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం

★ పేషీలో సురేష్ అనే వ్యక్తి లేరని స్పష్టం చేసిన పార్టీ

★ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ దుష్ప్రచారం అని ఆరోపణ

★ ఆరోపణలు చేసిన, ప్రచురించిన వారిపై కేసులు పెడతామని హెచ్చరిక

★ రంగంలోకి దిగిన జనసేన పార్టీ న్యాయ విభాగం

## రాజ్యాంగం వల్లే చాయ్‌వాలా ప్రధాని అయ్యారు

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కార్యక్రమం

2047కల్లా ప్రపంచంలో ప్రభావవంతమైన దేశంగా భారత్ మారుతుందన్న సీఎం



అమరావతి : బీఆర్ అంబేద్కర్ అత్యున్నతమైన రాజ్యాంగం రూపొందించారని సీఎం చంద్రబాబు అన్నారు. చాయ్?వాలా దేశానికి ప్రధాని అయ్యారంటే అది మన రాజ్యాంగం వల్లేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లయిన పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళగిరిలో కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు సీజే జస్టిస్ బీఆర్ గవాయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, హైకోర్టు సీజే, న్యాయమూర్తులు పాల్గొన్నారు.

### రాజ్యాంగం వల్లే చాయ్‌వాలా ప్రధాని అయ్యారు: సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయని అన్నారు. 2014లో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ఇప్పుడు 4వ ఆర్థిక వ్యవస్థకు చేరామన్నారు. వచ్చే ఏడాది భారత్ ప్రపంచంలో మూడో, 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కాబోతోందని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది లక్ష్యమని అన్నారు. ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు న్యాయ వ్యవస్థే దాన్ని గాడిన పెడుతోందని తెలిపారు. "మీడియా రంగంలోనూ మిగతా..2లో

## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా

- పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన
- రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్
- జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కేవలం 2.85 శాతం పెరిగాయని వెల్లడి
- కొద్ది కాలంలోనే రూ.2.06 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ

అమరావతి : వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. మిగతా..2లో



## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు



★ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు

★ మతం మారిన వారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి

హైదరాబాద్: రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్రమంత్రి మిగతా..2లో

## బీహార్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరేదెప్పుడంటే..!

పాట్నాలోని గాంధీ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం

మరోమారు ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్..!

సీఎం ఎవరనేదానిపై అధికారికంగా ఇప్పటికీ వెలువడని ప్రకటన

ఢిల్లి : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నెల 14న ఫలితాలు వెలువడగా, ప్రస్తుతం నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న లేదా 20వ తేదీన బీహార్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది.



ఇందుకు పాట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మైదానంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని సమాచారం. మరోమారు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ఎన్డీయే కూటమి వర్గాలు పేర్కొన్నాయి. అయితే, నూతన సీఎం ఎవరనే దానిపై ఇప్పటి వరకూ అధికారికంగా ఎన్డీయే కూటమి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ట్రోల్ చేసిన ఆకాశ్ చోప్రా.. పాకిస్థాన్ పరువు తీశారుగా!

శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచిన పాకిస్థాన్

జట్టును అభినందిస్తూ ట్వీట్ చేసిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ప్రధాని ట్వీట్‌పై వ్యంగ్యంగా స్పందించిన ఆకాశ్ చోప్రా

ఢిల్లి :భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా.. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచినందుకు పాక్ జట్టును అభినందిస్తూ షరీఫ్ చేసిన ట్వీట్‌పై చోప్రా ఘాటుగా స్పందించారు. ఒక ద్వైపాక్షిక సిరీస్ విజయాన్నే గొప్పగా చెప్పుకుంటున్నారంటూ ఆయన ఎద్దేవా చేశారు. వివరాల్లోకి వెళ్తే, రావల్పిండి వేదికగా శ్రీలంకతో



జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాకిస్థాన్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ విజయంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శనివారం ఎక్స్ వేదికగా స్పందిస్తూ జట్టును, పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీని అభినందించారు. ఇస్లామాబాద్‌లో పేలుడు ఘటన జరిగినప్పటికీ సిరీస్‌లో పాల్గొన్నందుకు శ్రీలంక ఆటగాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే, షరీఫ్ చేసిన ఈ ట్వీట్‌పై ఆకాశ్ చోప్రా స్పందిస్తూ, "ఒక ద్వైపాక్షిక సిరీస్ గెలవడం మాత్రమే మీకు గొప్పగా చెప్పుకోవడానికి మిగిలినప్పుడు ఇలాగే ఉంటుంది" అంటూ సెటైర్ వేశారు. ఈ ఒక్క వ్యాఖ్యతో ఐసీసీ టోర్నీలలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శనను ఆయన పరోక్షంగా గుర్తుచేశారు.

## కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..



★ కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఎవరిని ఉద్దేశించి ట్వీట్ చేశారంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా..

★ జై తెలంగాణ అంటూ కవిత సమాధానమిచ్చారు.

★ జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రజలు చెప్పిన వాటి ఆధారంగానే తాను ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు.

## రాజ్ భవన్‌లో ఉపరాష్ట్రపతికి తేనీటి విందు.. హాజరైన సీఎం రేవంత్, కేంద్ర మంత్రి

హైదరాబాద్: బారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఝుత్‌ష్ట్ర =వ౹ఎ౹ఎ%) సాదరంగా స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి రాకతో రాజ్‌భవన్‌లో గవర్నర్ తేనీటి విందు ఏర్పాటు చేశారు. గవర్నర్ తేనీటి విందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ దీనికి సంబంధించిన ఫోటోలను పంచుకున్నారు.



## ఢిల్లీ పేలుళ్ల తర్వాత.. ఆ 12 మంది వైద్యుల ఫోన్లు స్విచ్ఛాఫ్..

ఢిల్లీ ఎర్రకోట కారు బాంబు పేలుడులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాంబు పేలుడులో పాల్గొన్న వైట్‌కాలర్ టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తును ముమ్మరం చేశాయి. నుహ్ సహా ఫరీదాబాద్‌లో పలువురు వైద్యులను అరెస్టు చేశారు. ఢిల్లీ పేలుడు జరిగినప్పటి నుంచి 12 మందికిపైగా వైద్యుల ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయని.. వారి ఆచూకీని తెలుసుకునేందుకు దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇందులో ఎక్కువ మంది అల్ ఫలాహ్ యూనివర్సిటీకి చెందిన వారేనని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. మిగతా..2లో

## రేవంత్‌పై రెచ్చిపోయిన కేటీఆర్

- పత్తి రైతులు సంక్షోభంలో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు.
- కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.
- రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని హితవు



హైదరాబాద్: : రాష్ట్రంలో పత్తి కొనుగోలు సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి రైతులు సంక్షోభంలో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు. పత్తి రైతుల సమస్యలను పట్టించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ అంశంలో వెంటనే కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, జిన్నింగ్ మిల్లుల అవినీతి అంటూ కుంటి సాకులతో సీసీఐ కొనుగోలు నిరాకరిస్తోందని అన్నారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## రాజ్యాంగం వల్లే చాయ్‌వాలా ప్రధాని అయ్యారు

ఇటీవల చాలా మార్పులు వచ్చాయి. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ రైటరే, ప్రతి ఒక్కరూ ఎడిటరే. సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం" అని సీఎం చంద్రబాబు అన్నారు. అద్భుతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు అందించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా మంగళగిరిలో హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అందించే స్ఫూర్తి చాలా గొప్పదన్న ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో భారత్ అన్నిరంగాల్లో నిపుణులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2047కల్లా ప్రపంచంలో ప్రభావవంతమైన దేశంగా భారత్ మారుతుందని సీఎం వ్యాఖ్యానించారు. 'అద్భుతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు ఇచ్చారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారు. భారత రాజ్యాంగం అందించే స్ఫూర్తి చాలా గొప్పది. రాబోయే రోజుల్లో భారత్ అన్నిరంగాల్లో నిపుణులను అందిస్తుంది. 2014లో 11వ స్థానంలో ఉన్న భారత్ క్రమంగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ లార్జెస్ట్ ఎకనామీగా భారత్ ఎదిగింది. 2047 కల్లా ప్రపంచంలో ప్రభావవంతమైన దేశంగా భారత్ మారుతుంది. వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోంది. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ అభిప్రాయాలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తి హననానికి పాల్పడటం దురదృష్టకరం. హెల్తీ హ్యాపీ సొసైటీ స్థాపనే రాజ్యాంగం లక్ష్యం.

## పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని జనసేన ఆగ్రహం

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని జనసేన పార్టీ తీవ్రంగా ఆరోపించింది. పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడని, అతడు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని వైసీపీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ నిరాధార ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు జనసేన ఒక ప్రకటనలో వెల్లడించింది. అసలు ఉప ముఖ్యమంత్రి పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేయడం లేదని జనసేన స్పష్టం చేసింది. గతంలోనూ అనేక నిరాధార ఆరోపణలు చేసిన వైసీపీ, ఇప్పుడు ఏకంగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మండిపడింది. పవన్ కల్యాణ్ నిబద్ధత, పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేందుకే ఈ అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించింది. ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ పేర్కొంది. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై, అలాగే నిజానిజాలు నిర్ధారించుకోకుండా వార్తలను ప్రచురించిన వారిపై కూడా కేసులు నమోదు చేసేందుకు తమ పార్టీ న్యాయ విభాగం సిద్ధంగా ఉందని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

## మళ్లీ భారీ వర్షాలు..

దీని ప్రభావంతో సోమవారం.. నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఏపీ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. మరోవైపు అక్టోబర్ చివరిలో మొంథా తుఫాన్ కారణంగా ఆంధ్రప్రదేశ్ చిగురుటాకులా వణికింది. ఈ తుఫాన్ కారణంగా.. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. లక్షలాది హెక్టార్లలోని పంట నీట మునిగింది. దాంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బృందం.. ఇప్పటికే మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో పర్యటించింది. పంట నష్టంపై నివేదికను రూపొందించి కేంద్రానికి అందజేసింది. శ్రీలంక సమీపంలో నైరుతి బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి తమిళనాడు వైపు కదలనుంది. దీని ప్రభావంతో బంగాళాఖాతం నుంచి తూర్పుగాలులు తమిళనాడుతోపాటు దానికి ఆనుకుని దక్షిణ కోస్తా, రాయలసీమ వైపు వీస్తున్నాయి. ఆదివారం దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయి. సోమవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయి. ఇక 18వ తేదీన నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుంది. మరోవైపు వాయవ్య భారతం నుంచి గాలులు కోస్తా, రాయలసీమ వరకు వీస్తుండడంతో చలి పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. అరకులోయలో 7, దుంబ్రిగుడలో 7.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రెండు రోజుల్లో చలిగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, అల్పపీడనం రాగల 24గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే, ఈనెల 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో ఈనెల 24-27 తేదీల మధ్య కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. ఈ అగ్నిప్రమాదంలో కారు పూర్తిగా కాలి బూడిదైంది. మంటల తీవ్రతకు సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో కారు కూడా పాక్షికంగా దెబ్బతింది. వివరాల్లోకి వెళితే, నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాంధీనగర్, దోమలగూడ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాద సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, సాంకేతిక లోపం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి ఘటనలు వాహనదారుల్లో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి

## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు

బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తిక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ట్రోల్ చేసిన ఆకాశ్ చోప్రా.. పాకిస్థాన్ పరువు తీశారుగా!

2017లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత పాకిస్థాన్ జట్టు ఇప్పటివరకు ఒక్క ఐసీసీ టోర్నీలోనూ విజేతగా నిలవలేదు. 2021 టీ20 ప్రపంచకప్‌లో సెమీస్, 2022లో ఫైనల్‌లో ఓటమి పాలైంది. ఇక 2023 వన్డే ప్రపంచకప్, 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలలో పాకిస్థాన్ కనీసం గ్రూప్ దశ కూడా దాటలేకపోయింది. ఈ నేపథ్యంలోనే చోప్రా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి షాక్ ఇచ్చాయి. బీఆర్ఎస్ నేతలైతే గెలుపు తమదే అంటూ గట్టి నమ్మకంతో ఉన్నారు. కానీ, ఫలితం వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలంతా షాక్‌కు గురయ్యారు. సిట్టింగ్ స్థానం తమదే అనుకుని ఎంతో ధీమాతో ఉన్నవారికి ప్రజా తీర్పు మింగుడు పడడం లేదు. అయితే, ఫలితాల రోజు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన పోస్టు నెట్టింట వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఆమె చేసిన ట్వీట్.. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె ఎవరిని ఉద్దేశించి ఆ పోస్టు పెట్టారనేది బహిరంగ రహస్యమే అయినా దానిపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అయితే, తాజాగా కవిత ఆ పోస్టుపై స్పందించారు. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఎవరిని ఉద్దేశించి ట్వీట్ చేశారంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. జై తెలంగాణ అంటూ కవిత సమాధానమిచ్చారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రజలు చెప్పిన వాటి ఆధారంగానే తాను ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు. తాను ఏసీ రూమ్‌లో కూర్చొని మాట్లాడడం లేదని.. తన ఆరోపణలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ వివరణ ఇచ్చినందుకు సంతోషమని అన్నారు.

# ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా

మొదటి పేజి తరువాయి

"2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది. గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన



ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం. 2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు? ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

# రేవంత్‌పై రెచ్చిపోయిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో పత్తి రైతులకు భారీ నష్టం వాటిల్లుతోందని తెలిపారు. కనీస మద్దతు ధర కూడా పత్తి రైతుకు దక్కడం లేదన్నారు.

ఆ పరిణామాలన్నీ కళ్లముందు కదలాడాయి: వెంకయ్య నాయుడు

నెల రోజుల్లో కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు, 28 లక్షల టన్నుల లక్ష్యం కంటే కొనుగోళ్లు అతి తక్కువగా ఉండటం రాష్ట్రంలో నెలకొన్న పత్తికొనుగుల సంక్షోభానికి నిదర్శనం అన్నారు. ఈ అంశంలో వెంటనే కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి దిక్కులేని పరిస్థితి నెలకొనడంపై కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ మరియు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ఉమ్మడి నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం పత్తి రైతులకు శాపంగా మారిందని ఆయన పేర్కొన్నారు. దాదాపు 50 లక్షల ఎకరాల పత్తి పంట పండించిన రైతన్నలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు.

**చట్టానికి ఎవరూ అతీతులు కాదు.. 'ఐ-బొమ్మ' రవి తండ్రి షాకింగ్ కామెంట్స్**

ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎంపీలు ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా చొరవ చూపించి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చర్చించి రాష్ట్ర రైతన్నల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. అడ్డగోలు నిబంధనలతో, కుంటి సాకులతో కొనుగోలు ఆపివేసిన సీసీఐ వైఖరిని కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వలన రైతన్నకు కనీస మద్దతు ధర కూడా దొరకడం లేదని, తీవ్రమైన వర్షాల వలన ఇప్పటికే పంట నష్టం వలన ఇబ్బందులు పడుతున్న రైతన్నలు మిగిలిన పంటను కూడా అమ్ముకోలేక నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దాదాపు 50 లక్షల ఎకరాల్లో పత్తి పండిస్తున్న రైతన్నలను పట్టించుకోకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60 సార్లు ఢిల్లీకి వెళ్లినా, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ మరియు కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ కూడా తెలంగాణ పత్తి రైతుల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**విద్యుత్ ఆఫీస్‌లో మందు పార్టీ.. ముగ్గురూ సస్పెండ్**




రైతులకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలోని లక్షల మంది రైతన్నలు తమ పత్తిని కొనుగోలు చేసే దిక్కులేక ఆందోళన చేస్తున్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ప్రస్తుతం పత్తికి క్వింటాల్‌కు రూ. 8,110 కనీస మద్దతు ధర (%మీస్రా%) ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో రైతులు కేవలం రూ. 6,000 నుండి రూ. 7,000 రూపాయలు మాత్రమే రైతులకు దక్కడం అత్యంత కష్టంగా మారిందన్నారు. దీనివల్ల ప్రతి క్వింటాల్‌పై రైతులు దాదాపు రూ. 2,000 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కురిసిన ఎడతెగని వర్షాల కారణంగా పత్తి తడిసిపోయి, తేమ శాతం పెరిగి రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు ఇదే సాకును చూపించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తేమ ఎక్కువగా ఉన్న పత్తి కొనుగోలును చేయకుండా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. రైతుల విజ్ఞప్తులను ఏమాత్రం పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వాలకు ఉన్న ఉదాసీనతకు నిదర్శనం అన్నారు.

# ఢిల్లీ పేలుళ్ల తర్వాత.. ఆ 12 మంది వైద్యుల ఫోన్లు స్విచ్ఛాఫ్..

మొదటి పేజి తరువాయి



బాంబు పేలుడు కేసులో దర్యాప్తు సంస్థలు కీలక ఆధారాలను కనుగొన్నారు. అరెస్టయిన అనుమానిత డాక్టర్ ముజమ్మిల్ ఫోన్ కాల్ డిటైల్ రికార్డ్ భారీ వైట్‌కాలర్ టెర్రర్ మాడ్యూల్ నెట్‌వర్క్‌కు సంబంధించిన సమాచారం బయటపెట్టింది. దర్యాప్తును ప్రారంభించిన ఏజెన్సీలు.. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం.. దర్యాప్తు సంస్థలు వైట్‌కాలర్ టెర్రర్ మాడ్యూల్కు సంబంధించి సుదీర్ఘ జాబితాను సిద్ధం చేశాయి. ఇందులో అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో చదివి అక్కడ పనిచేసిన పెద్ద సంఖ్యలో వైద్యులు ఉన్నారు. బాంబు పేలుడు జరిగినప్పటి నుంచి ఈ వైద్యులలో చాలా మంది ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి. జైష్‌తో సంబంధం ఉన్న డజనుకు మందికిపైగా వైద్యుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. డాక్టర్ షాహీన్ ఫోన్ నుంచి దర్యాప్తు సంస్థలు అనేక ఆధారాలను గుర్తించారు. అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం యాజమాన్యంలోని భూమిపై అధికారులు సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో ఫరీదాబాద్ పోలీస్ సీఐఏ పత్రాలను పరిశీలించడానికి విశ్వవిద్యాలయ యజమానిని, ట్రస్ట్ కార్యాలయానికి వెళ్లింది.

**పాకిస్తాన్ హ్యాండ్లర్లతో..**

అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయ యజమాని జావేద్ అహ్మద్ సిద్ధిఖీ నివాసం ఉండగా.. చారిటబుల్ ట్రస్ట్ సైతం అక్కడే ఉంది. ఫిరోజ్‌పూర్ ఝిర్కాకు చెందిన డాక్టర్ మొహమ్మద్, నుహ్‌కు చెందిన డాక్టర్ రిహాన్, పున్హానాలోని సున్హేదా గ్రామానికి చెందిన డాక్టర్ ముస్తాకీమ్‌లను పోలీసులు ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకొని శనివారం రాత్రి ఆలస్యంగా అరెస్టు చేశారు. నివేదికల ప్రకారం, నవంబర్ 15న అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో మహ్మద్ విధుల్లో చేరాల్సి ఉంది. కానీ, ఆ సమయానికి ముందే ఢిల్లీలో పేలుడు జరిగింది. అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయ వైద్యులు, సిబ్బంది విద్యార్థులను కశ్మీర్ బనేగా దారుల్ ఇస్లాం, షరియత్-బలిదానం నినాదాలతో బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. ఈ నినాదాలు ఉగ్రవాద సంస్థ అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్‌కు చెందినవి. పాకిస్తాన్‌లో ఉంటున్న హ్యాండ్లర్లు ఢిల్లీకి సమీపంలో ఉన్న అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన ఈ నినాదాల ద్వారా దేశ రాజధానిని, చుట్టు పక్కల ప్రాంతాలను భయభ్రాంతులకు గురి చేయడానికి కుట్రపన్నారు.

**ఆ నినాదాలతో బ్రెయిన్ వాష్..**

పాక్ హ్యాండ్లర్లు ఈ నినాదాలను డాక్టర్ ముజామిల్, డాక్టర్ ఉమర్ సహచరులకు చెప్పేవారు. ఆ తర్వాత ఈ వైద్యులంతా కలిసి సిబ్బంది, విద్యార్థులను నినాదాలు చెప్పి తప్పుదారి పట్టించేవారు. ఉగ్రవాద సంస్థ ఈ నినాదాలలో ప్రత్యేకంగా కశ్మీర్‌ను ప్రస్తావించిందని దర్యాప్తు సంస్థలోని అధికారిక వర్గాలు తెలిపాయి. కశ్మీర్ స్థానికులైన ఈ వైద్యులు కశ్మీర్ గురించి వారి సొంత సూచనల ద్వారా ఆకర్షిస్తారని నిర్ధారించారు. తత్ఫలితంగా ఉగ్రవాదులు, పాకిస్తాన్ హ్యాండ్లర్లు మొదట డాక్టర్ షాహీన్‌ను, తర్వాత డాక్టర్ ముజామిల్, డాక్టర్ ఉమర్‌ను సంప్రదించారు. డాక్టర్ ముజామిల్ పాకిస్తాన్ హ్యాండ్లర్‌కు కీలకమైన లింక్. డబ్బులు డెలివరీ చేసే బాధ్యతలు చూసుకునేవాడు. దాంతో పాటు పేలుడు పదార్థాలు కొనుగోలు చేయడం, నిల్వ చేయడం చేసేవాడు. ముజామిల్ పేలుడు పదార్థాలను రెండు ప్రదేశాల్లో దాచినట్లుగా గుర్తించారు. అక్టోబర్ 30న ముజామిల్‌ను అరెస్టు చేసిన తర్వాత పాక్ హ్యాండ్లర్ డాక్టర్ ఒమర్‌తో లైవ్ కాంటాక్ట్‌లోకి వెళ్లగా.. ఆ తర్వాత మొబైల్ ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేశాడు. సోషల్ మీడియా ద్వారా పాకిస్తానీ హ్యాండ్లర్‌తో మాట్లాడుతూ వచ్చాడు. సుమారు పదిరోజుల పాటు పాక్ హ్యాండ్లర్, షరియా, కశ్మీర్ బలిదానం నినాదంతో అతని బ్రెయిన్ వాష్ చేశాడు. దర్యాప్తు సంస్థ వివరాల ప్రకారం.. డాక్టర్ ఒమర్, పాకిస్తానీ హ్యాండ్లర్ ప్రతిరోజూ వీడియో కాల్ ద్వారా అనేకసార్లు మాట్లాడుకున్నారు. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో బాంబు పేల్చి.. చివరికి ప్రాణాలు కోల్పోయాడు.

# సంగీతం నుంచి ప్రజాసేవ దాకా ఓ స్ఫూర్తిదాయక ప్రయాణం

బిహార్ నేలపై సాధారణ కుటుంబంలో పెరిగిన మైథిలి ప్రయాణం, ప్రతిభకు అవకాశాలు దొరికితే జీవితం ఎంత అద్భుతంగా మారగలదో చూపిస్తుంది. సంగీతం ఆమెకు సాధన మాత్రమే కాదు, ప్రజల గుండెలతో కలిసే మార్గమైంది. ఆ మార్గమే ఆమెను ప్రజల మధ్య నమ్మకమైన యువ ప్రతినిధిగా నిలబెట్టింది.

విద్యార్థి సంఘాలు.. విద్యార్థుల శ్రేయస్సుకేనా!!

**పాటల ద్వారా ఇంటింటికి చేరి..**

బిహార్ నేల సంస్కృతిని హృదయంలో దాచుకున్న మైథిలి జీవితగాథ చూస్తే, సంగీతం మనుష్యులను ఎంత దూరం తీసుకెళ్లగలదో మరోసారి స్పష్టమవుతుంది. పల్లె జీవనశైలిలో నిక్షిప్తమైన స్వభావ సౌందర్యం, ప్రాంతీయ అనుభూతుల నేపథ్యం.. ఈ రెండు ఆమె వ్యక్తిత్వాన్ని మలిచిన ప్రధాన శక్తులు. మైథిలి గానంలో కనిపించే పల్లె వాసనలు, సంస్కృతిక మాధుర్యం, మనుషుల నిజజీవిత అనుభూతుల ప్రతిధ్వని.. ఇవి అన్నీ కలిసి ఆమె స్వరాన్ని ప్రత్యేకతగా నిలబెట్టాయి. ఈ స్వరాల్లోని పల్లె కథలు ఆమెను ప్రజల మనసుల దరిచేర్చాయి. పాటల ద్వారా ఇంటింటికీ చేరిన ఆమె, మాటల్లో చెప్పకపోయినా భావాల్లో ప్రజల సమస్యలను గ్రహించే దృష్టి పొందింది. సంగీతం ఆమెకు కళ మాత్రమే కాదు.. ప్రజల్ని ప్రజలతో కలిపే దృఢమైన వంతెన అని ఆమె అనుభవం తెలిపింది.

పత్రికా స్వేచ్ఛే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు.. జాతీయ పత్రికా దినోత్సవం సందేశం

**సంగీతం నుంచి ప్రజాసేవ దాకా...**

ప్రతి రోజూ జీవనంలో ఎదురయ్యే చిన్న చిన్న కష్టాలను అర్థం చేసుకునే చూపు, ప్రజల హృదయాన్ని వినగలిగే చెవులు.. ఈ రెండు మైథిలి వ్యక్తిత్వానికి ప్రధాన ఆధారాలు. సంగీత ప్రయాణంలో ఆమెకు వచ్చిన ప్రేమ, ఆదరణ, విశ్వాసం.. ఇవి ఆమెను సహజంగానే ప్రజా సేవ వైపు దారితీశాయి. మైథిలి పాటల్లో కనిపించే పల్లె మాటలు, నేలపట్ల మమకారం, నిష్కళంకమైన భావాలు ప్రజల్లో తీవ్ర అనుబంధాన్ని సృష్టించాయి. అలీనగర్ పరిసరాల్లో ఆమెకందిన ఆదరణ కేవలం కళాకారిణిగా మాత్రమే కాదు.. తమలోని నిజాయితీగల యువతిగా కూడా ఈ ప్రజాభిమానమే ఆమె అడుగులకు



ప్రజాస్వామిక వేదికవైపు కొత్త మార్గం చూపింది. ఎన్నికల సమయంలో ఆమె ప్రదర్శించిన వినయపూర్వకత, సూటితనం, ప్రాంతంలోని ప్రతి వ్యక్తిని గౌరవంగా చూడగల శైలి.. ఈ అన్నీ ప్రజల హృదయాల్లో ఆమె పట్ల విశ్వాసాన్ని బలపరిచాయి.

**అభివృద్ధి గెలిచింది.. బీహార్‌లో ఎన్డీఏ డబుల్ సెంచరీ!**

**ఆమె గెలుపు పల్లెలకు పండుగ..**

దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో యువత రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నప్పటికీ, ఇరవైయైదేళ్ల వయసులోనే ప్రజల విశ్వాసాన్ని సాధించడం అరుదైన ఘట్టం. బిహార్ చరిత్రలోనే కాక, దేశ రాజకీయ పరిణామాల్లో కూడా ఇటువంటి విజయాలు చాలా అరుదు. మైథిలి గెలుపు ప్రకటించిన రోజు, అలీనగర్ చిన్న పల్లెలన్నీ పండుగలా మారాయి. ప్రజలు ఆమెను గాయని అనే పరిచయం దాటి, తమ బాధలను అర్థం చేసుకుని స్పందించగల ప్రతినిధిగా చూడటం ప్రారంభించారు. ఈ విజయం ఆమె వ్యక్తిగత సాధన మాత్రమే కాదు.. కళ, సంస్కృతి, ప్రజల పట్ల నిజమైన ప్రేమ కలిసినప్పుడు నాయకత్వం సహజంగానే పుట్టుకొస్తుందనే సందేశం కూడా ఇచ్చింది.

**సానుభూతి కంటే.. స్థానికత గెలిచింది!**

**మైథిలి చూపిన మార్గం..**

నేటి మారుతున్న సమాజంలో యువతకు చూపించాల్సిన మార్గం ఏమిటో మైథిలి కథ స్పష్టంగా చెబుతోంది. ప్రతిభ ఉంటే వేదికలు దొరుకుతాయి, నిజమైన మనసు ఉంటే ప్రజలు నమ్ముతారు, క్రమశిక్షణ ఉంటే ప్రయాణం దూరం సాగుతుంది. ఆమె కథ సందిగ్ధంలో ఉన్న ఎన్నో యువ హృదయాలకు స్ఫూర్తి. నేల పట్ల ప్రేమ, సంస్కృతిపై గౌరవం, ప్రజల మాటలు వినగలిగే సున్నిత స్వభావం.. ఇవి కలిసినపుడే నిజమైన నాయకత్వం పుడుతుందని ఆమె చూపించింది. సమాజం ఎదురు చూస్తున్నది పెద్ద మాటల నాయకులను కాదు.. ప్రజల హృదయాన్ని వినగల వ్యక్తిత్వాలను. అలాంటి యువత పెరిగితేనే మన దేశ భవిష్యత్తు దృఢంగా నిలుస్తుంది. రాబోయే కాలంలో ఆమె చూపించిన ఈ మార్గం మరింతగా యువతకు దిశానిర్దేశం చేస్తుందని నమ్మవచ్చు.

# సంపాదకీయం

## రేవంత్ కా కమాల్

“నాకు రాజకీయాల్లో లోతులు తెలియవు అనుకోవద్దు.. రాజకీయం చేయడం రాదు అని కూడా అనుకోవద్దు”.. కొంతకాలం క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలివి. “జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం. మాకు, భారత రాష్ట్ర సమితికి మధ్య పది శాతానికి పైగా ఓట్ల తేడా ఉంది. ముఖ్యమంత్రి ఒక్కరికే గెలుస్తామన్న నమ్మకం ఉంది” ..ఎన్నికల ప్రచారం ప్రారంభమయ్యాక కొందరు మంత్రులు చేసిన వ్యాఖ్యలివి. “రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. నమ్మి ముఖ్యమంత్రి పదవి కట్టబెడితే రేవంత్‌రెడ్డి పార్టీని నాశనం చేస్తున్నాడు అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చిరాకుపడుతున్నారు” ..గత కొద్ది రోజులుగా రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ఆయన ప్రత్యర్థులు చేసిన ప్రచారం ఇది. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఫలితం వెల్లడైంది. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా దాదాపు 51 శాతం ఓట్లు సాధించింది. దాదాపు 25 వేల ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించారు. తనకు రాజకీయాల్లో లోతులు తెలియవని హేళన చేసిన వారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విజయం ద్వారా తానేమిటో సమాధానం చెప్పారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దాదాపుగా మట్టి కరచినా తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజారిటీ సాధించడం ద్వారా రాజకీయాలు చేయడంలో తాను ఆరితేరానని రేవంత్‌రెడ్డి రుజువు చేసుకున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో హైదరాబాద్ మహా నగరంలో కాంగ్రెస్ పార్టీ చతికిలపడిన విషయం తెలిసిందే. అంతకుముందు జరిగిన గ్రేటర్ మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు పది శాతం దిగువకు పడిపోయింది. పార్టీ కార్యకర్తలు చెల్లాచెదురయ్యారు. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో వచ్చిన ఉప ఎన్నిక ముఖ్యమంత్రి నాయకత్వ పటిమకు అగ్నిపరీక్షగా మారింది. గోపీనాథ్ భార్యకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చినందున సానుభూతి కూడా తోడై ఆ పార్టీనే గెలుస్తుందని విశ్లేషకులు కూడా భావించారు. సంస్థాగతంగా బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, అదే జరిగితే పార్టీలో, ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి బలహీనపడతారని చాలా మంది భావించారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనలోని రాజకీయ చతురతను ప్రదర్శించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే మజ్లిస్ పార్టీతో అవగాహన కుదుర్చుకున్నారు. ఆ పార్టీ సూచన మేరకు నవీన్ యాదవ్‌కు పార్టీ టికెట్ ఇవ్వాలని చెప్పి కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి విషయమై మీడియాలో వచ్చిన ఊహాగానాలతో నిమిత్తం లేకుండా నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని సైలెంట్‌గా చాలా ముందుగానే ఖరారు చేయించుకున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే పార్టీ అభ్యర్థిని ఖరారు చేయించడం రేవంత్ సాధించిన తొలి విజయం. అధిష్ఠానం సూచన మేరకు క్షేత్ర స్థాయిలో పనిచేసుకోవలసిందిగా నవీన్ యాదవ్‌కు ముఖ్యమంత్రి సూచించారు. పార్టీలో చాలామందికి ఈ విషయం తెలియదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసిన అజారుద్దీన్ అడ్డుపడకుండా ఉండడం కోసం ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి అనుమతించాలని పార్టీ అధిష్ఠానానికి చెప్పి ఒప్పించుకున్నారు. తాము సూచించిన అభ్యర్థికే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడంతో మజ్లిస్ పార్టీ ఈ ఎన్నికల్లో గట్టిగా పనిచేసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు గణనీయంగా ఉన్న విషయం తెలిసిందే. అదే సమయంలో ఈ నియోజకవర్గంలో ఆంధ్రా మూలాలు ఉన్న ఓటర్లు కూడా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. దీంతో ఆ వర్గం ఓట్లపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టారు. వారందరూ తెలుగుదేశం పార్టీ అభిమానులు అయినందున అటు నుంచి నరుక్కొచ్చారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును జైల్లో పెట్టడాన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో తెలుగుదేశం పార్టీ అభిమానులు ప్రదర్శన నిర్వహించినప్పుడు అప్పటి మంత్రి కేటీఆర్ హేళనగా మాట్లాడడాన్ని రేవంత్‌రెడ్డి గుర్తుచేయించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే జగన్‌రెడ్డికి బలం చేకూర్చినట్టేనని ఆంధ్రా మూలాలు ఉన్న ఓటర్లలో విస్తృతంగా ప్రచారం చేయించారు. తాను ముఖ్యమంత్రిననీ, ఉప ఎన్నిక కోసం ప్రచారం చేయడం ఏమిటి? అనీ భావించకుండా కాలికి బలపం కట్టుకుని విస్తృతంగా ప్రచారం చేశారు. మొత్తంగా సామ దాన భేద దండోపాయాలను ప్రయోగించి బీఆర్ఎస్ సీటును కాంగ్రెస్ ఖాతాలోకి వేసుకున్నారు. అది కూడా 25 వేల మెజారిటీతో! ప్రధాన రాజకీయ ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్ అతి విశ్వాసంతో ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం గెలుపే లక్ష్యంగా పనిచేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను కార్యక్షేత్రంలో మోహరింపజేశారు. ఈ ఎన్నిక గెలవడం కష్టమని భావించిన మంత్రులు, ఇతరులకు కూడా తన సత్తా ఏమిటో రుజువు చేసి చూపారు. కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి కూడా ఈ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ ఘన విజయం కాంగ్రెస్ పార్టీకి ఏమో గానీ, రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ అమాంతం పెరగడానికి దోహదం చేసింది. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సడలుతోందన్న అభిప్రాయం కూడా ఈ మధ్య కాలంలో బలంగా వినిపించింది. వైఎస్ రాజశేఖరరెడ్డి వలె రేవంత్‌రెడ్డి పార్టీ పైనా, ప్రభుత్వం పైనా పట్టు సాధించలేకపోయారన్న అభిప్రాయం కూడా వ్యాపించింది. నిజానికి రాజశేఖరరెడ్డి నాటి పరిస్థితులు వేరు.. ఇప్పటి పరిస్థితులు వేరు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. జాతీయ స్థాయిలో పార్టీ బలంగా ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున పార్టీ అధిష్ఠానం


## అంకగణితం ప్లస్ అనైతికత!




ఎన్నికల్లో మూడింట రెండొంతుల సీట్లను గెలుచుకుంటేనే గొప్ప విజయంగా పరిగణించడం మీడియాలో ఒక సంప్ర దాయం. ఇక ఆరింట ఐదొంతుల సీట్లు గెలిస్తే చెప్పేదేముంది! బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి సరిగ్గా అటువంటి విజయం లభించింది. భారత జాతీయ బడా మీడియా సంస్థలన్నీ కాషాయ దీక్షను స్వీకరించాయన్న సంగతి జగమెరిగిన సత్యం. మరి కాషాయ పార్టీ నాయకత్వంలోని కూటమి అంతటి భారీ గెలుపును నమోదు చేస్తే భజించకుండా బజ్జోవు కదా! శరభ నాట్యాన్ని ప్రదర్శించాయి. అసోయ్ దూలాకు అసలు తగ్గలేదు. మొత్తం 243 స్థానాలున్న సభలో 202 స్థానాలను కైవసం చేసు కోవడమంటే మాటలు కాదు. ఈ అంక గణితంలో ఇంకో పార్శ్వాన్ని కూడా గమనించాలి. ప్రతిపక్ష కూటమికి క్యాప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఆర్‌జేడీ పార్టీకి 23 శాతం ఓట్లు పోలయ్యాయి. ఐదేళ్ల కింద జరిగిన ఎన్నికల్లో కూడా దాదాపు ఇంతే శాతం ఓట్లను ఆ పార్టీ దక్కించుకున్నది. ఈసారి పెద్దగా తగ్గిందేమీ లేదు. బీజేపీకి ఇప్పుడు 20 శాతం ఓట్లు పడ్డాయి. ఐదేళ్ల కింద కూడా అంతే! 19.8 శాతం ఓట్లను సాధించింది. గణనీయమైన పెరుగుదలేమీ కాదు. జేడీ (యు)కు అప్పుడు 16 శాతం, తాజాగా 19 శాతం ఓట్లు లభించాయి. మూడు శాతం పెరుగుదల! మహాగ%బ%ఈబంధన్ (ఎంజీబీ) కూటమికి వైస్ క్యాప్టెన్‌గా ఉన్న కాంగ్రెస్ పార్టీ అప్పుడూ ఇప్పుడూ కూడా కూటమికి గుదిబండగానే మారింది. కాకపోతే దాని ఓట్ల శాతంలో పెద్దగా తేడా లేదు. అప్పుడు తెచ్చుకున్న తొమ్మిది శాతం ఓట్లను దాదాపుగా కాపాడుకోగలిగింది. ఒక కూటమిగా ఎంజీబీకి 2020లో 37.23 శాతం ఓట్లు దక్కాయి. ఈ ఎన్నికల్లో అదే కూటమి సాధించిన ఓట్లు 37.5 శాతం. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్య క్రమం తర్వాత గతంతో పోలిస్తే బిహార్ ఓటర్ల సంఖ్య నికరంగా 47 లక్షలు తగ్గింది. అయినా ఎంజీబీ ఓట్లు తగ్గలేదు. కానీ, సీట్ల లెక్కల్లో దారుణమైన పరాజయాన్ని మూటగట్టుకోవలసివచ్చింది. ఈ రకమైన ఫలితాల లోగుట్టు పెరిగిన పోలింగ్ శాతంలో ఉన్నది. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి తొమ్మిది శాతం పైచిలుకు ఓట్లు అదనంగా పోలయ్యాయి. ఈసారి ఎన్ని కల్లో తొమ్మిది శాతానికి చాలా ప్రాధాన్యత ఉన్నది. పురుష ఓటర్ల కంటే తొమ్మిది శాతం అధికంగా మహిళలు ఈసారి ఓటేశారు. గత ఎన్నికల్లో 37.26 శాతం ఓట్లు సాధించిన ఎన్డీఏ ఈసారి తొమ్మిది శాతం అదనంగా 46.7 శాతం ఓట్లను సంపాదించింది. సాధారణంగా పురుషులు, స్త్రీల పోలింగ్ శాతాల్లో ఒకటి రెండు శాతం కంటే ఎక్కువ తేడాలుండవు. కానీ బిహార్‌లో ఈసారి మహిళల ఓటింగ్ శాతం పురుషులతో పోలిస్తే తొమ్మిది శాతం ఎక్కువగా ఉంది. గతంలో పోలైన ఓట్ల కంటే ఈసారి పెరిగిన ఓట్ల శాతంతో మహిళా ఓట్ల పెరుగుదల సమానంగా ఉండటం ఒక విశేషం. అంతేకాదు. ఎన్డీఏ కూటమి ఓట్ల పెరుగు దల కూడా ఇంతే స్థాయిలో ఉండటం మరో విశేషం. ఇక్కడొక విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి. బిహార్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సరిగ్గా వారం రోజుల ముందట నితీశ్ కుమార్ ప్రభుత్వం ‘మహిళా రోజ్‌గార్’ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద మహిళలందరికీ ఏటా పదివేల రూపాయలుఅందజేస్తారు. కేవలం ప్రకటించడమే కాదు. దాదాపు కోటి యాభై లక్షల మంది మహిళలకు పదివేల రూపాయల చొప్పున నగదు బదిలీ చేశారు. ఈ బదిలీ కార్యక్రమం షెడ్యూల్ విడుదలై ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత కూడా యథేచ్ఛగా కొనసాగిందని ప్రతిపక్షం చేసిన ఫిర్యాదు చెవిటివాని ముందు శంఖం ఊదినట్లయింది. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలను ఈ సంద ర్భంగా ఒకసారి గుర్తు చేసుకోవడం అవసరం. ‘వైఎస్సార్ చేయూత’ అనే పథకాన్ని అప్పటికి నాలుగేళ్లుగా జగన్ ప్రభుత్వం అమలుచేస్తున్నది. ఆ సంవత్సరం గడువు ప్రకారం విడదల చేసిన 4 వేల కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతా లకు చేరకుండా ఎన్నికల సంఘం నిలిపివేసింది. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాతనే ఆ నిధులను విడుదల చేశారు. ఈ రెండు ఉదంతాలు ఎన్నికల సంఘం ‘నిష్పాక్షికత’కు నిలువెత్తు అద్దాల నుకోవాలి. మహిళల ఓట్లను ఇలా టోకున కొనుగోలు చేయడంతోపాటు మహిళల సాంస్కృతిక విశ్వాసాలను సైతం ఎన్డీఏ కూటమి బాగానే మార్కెటింగ్ చేసుకున్నది. ఛట్ పూజ అనేది ఉత్తరాదిన మరీ ముఖ్యంగా బిహార్‌లో మహిళలు చేసుకునే పూజా కార్యక్రమం. తమ భర్తల క్షేమం కోసం, కుటుంబ శ్రేయస్సు కోసం నదీ తీరాల్లో మహిళలు సూర్యదేవుడిని, ఆయన సోదరి ఛట్ దేవిని వేడుకుంటారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ పూజ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఏర్పాట్లు చేశాయి. చిత్తం పూజ మీద, భక్తి ఓట్ల మీద! ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఒక జాతీయ పార్టీగా తన ఆరోపణలకు తగిన ఆధారాలను సమర్పించవలసిన బాధ్యత కూడా ఆ పార్టీదే! లేకపోతే ‘ఆడలేక మద్దెల ఓడు’ అనే సామెత చందంగా ఆ పార్టీ పరిస్థితి మారుతుంది. ఆర్జేడీ హుందాగా ప్రజా తీర్పును అంగీకరించింది. ఓటమిలో విచారాన్ని, గెలుపులో గర్వాన్ని చూడబోమని ప్రకటించింది. నిరంతరం జనజీవితంతో మమేక మవుతామని వెల్లడించింది. ఎమ్‌జీబీలో ఆర్జేడీ మినహా మరో బలమైన పార్టీ లేకపోవడం ఆ కూటమికి పెద్ద బలహీనత. తన సంప్రదాయ ఓటు బ్యాంకుల్ని కోల్పోయి కాంగ్రెస్ పార్టీ ఒకుంటి గుర్రంగా మారింది. అయినా 64 సీట్లకు తగ్గేదే లేదని మొండికేసింది. ఆపైన మరికొన్ని సీట్లలో ‘స్నేహపూర్వక పోటీ’ పేరుతో కూటమిని ఇబ్బందులకు గురిచేసింది. గత ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ 75 సీట్లకు పోటీచేసి కూటమి ఓటమికి కార ణమైంది. అప్పుడు దాదాపు విజయ తీరాలకు వచ్చిన తేజస్వీ యాదవ్ (ఆర్‌జేడీ) కాంగ్రెస్ కారణంగా అధికారాన్ని కోల్పో యారు. ఇప్పుడు కూడా ఆ పార్టీ వైఖరిలో మార్పు రాలేదు. కూటమిలో భాగస్వాములైన లెఫ్ట్ పార్టీల పలుకుబడి కేవలం ఓ పాతిక సీట్ల వరకే పరిమితం. వాటిలో ఈసారి సీపీఎమ్ఎల్ (లిబరేషన్) పార్టీ రెండు సీట్లలో, సీపీఎం ఒక్క సీటులో గెలిచాయి. ఇండియన్ ఇన్‌క్లూజివ్ పార్టీ అనే మరో అల్పప్రాణి కూడా ఈ కూటమిలో ఉన్నది. దానికీ ఒక సీటు లభించింది. ఎమ్‌జీబీ అలయెన్స్ కూర్పు ఓ బలహీనత. ఇక తేజస్వీ యాదవ్ తన సాంప్రదాయిక ప్రాబల్యాన్ని దాటిమరింత విస్తరించలేకపోవడం మరో బలహీనతగా మారింది. ముస్లిం %-% యాదవ్ (ఎమ్‌వై) కాంబినేషన్ ముప్ఫయ్యేళ్ల క్రితం సత్ఫలితాలను ఇచ్చి ఉండవచ్చు. మిగిలిన బలహీన వర్గాలు కూడా జాగృతమైన ఈ పరిస్థితుల్లో తన పరిధిని విస్తరించు కోకుండా తేజస్వి తన ఆశయాన్ని నెరవేర్చుకోలేరు. లాలూ రాజకీయ చతురత ఇప్పటి కాలానికి సరిపోకపోవచ్చు. పైగా అనారోగ్యం, వయోభారం. ఆయనిక పొలిటికల్ గేమ్స్ ఆడ లేరు. ఆడవలసింది తేజస్వీ యాదవే! కొత్త తరానికి సరిపోయే ఆటను ఆయన నేర్చుకోకపోతే, ప్రత్యామ్నాయ శక్తులు రంగంలోకి రావచ్చు. ఎమ్‌జీబీ కూటమి కూర్పుకు పూర్తి భిన్నంగా ఎన్డీఏ వ్యవహరించింది. విజయానికి అవసరమైన అంకెలను దృష్టిలో పెట్టుకొని అలయెన్స్‌కు రూపకల్పన జరిగింది. గతంలో ఒంట రిగా 130 సీట్లలో పోటీచేసి, ఐదు శాతానికి పైగా ఓట్లు తెచ్చు కున్న చిరాగ్ పాశ్వాన్ పార్టీని కూటమిలోకి తెచ్చుకున్నారు. 29 స్థానాలు కేటాయిస్తే ఆయన పార్టీ అందులో 19 గెలిచింది. మిగిలిన సీట్లలో బీజేపీ, జేడీయూ అభ్యర్థులకు పాశ్వాన్ పార్టీ ఉపయోగపడింది. దళితుల్లో అత్యంత వెనుకబడిన వర్గాలకు మాజీ ముఖ్యమంత్రి మాంఝీ

## పత్రికా స్వేచ్ఛే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు..

## జాతీయ పత్రికా దినోత్సవం సందేశం




భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛకు ఎంతో ముఖ్యమైన స్థానం ఉంది. ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తపరచడానికి, ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకోవడానికి, సామాజిక అంశాలను తెలుసుకోవడానికి మీడియా ఒక కీలక వేదిక. అయితే స్వేచ్ఛ అంటే పూర్తిగా నియంత్రణ లేని స్వతంత్రత కాదు. అది బాధ్యతతో కూడిన స్వేచ్ఛ. జర్నలిస్టులు అందించే ప్రతి సమాచారం ప్రజలకు ఖచ్చితమైన, నిష్పక్షపాత వాస్తవాలను చేరవేయాలనే ఉద్దేశంతో ఉండాలి. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడం మాత్రమే కాదు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తేవడం, పరిష్కారాలపై చర్చను ప్రేరేపించడం కూడా. భారత చరిత్రలో అనేక నేతలు మీడియా ప్రాముఖ్యతను గుర్తించారు. వీరి దృష్టిలో పత్రికలు అధికారాన్ని ఎదుర్కోవడం కాదు, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించే మార్గదర్శక శక్తి. అయితే ఆధునిక కాలంలో పత్రికా స్వేచ్ఛ పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక ప్రయోజనాలు, వ్యాపార ప్రకటనల ఆధారపడిన నిర్వహణ వంటి అంశాలు మీడియా స్వతంత్రతపై ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో వార్తల స్థానంలో అభిప్రాయాలు ప్రాధాన్యం పొందడం పాఠకులలో సందేహాలను పెంచు తోంది. వార్తల నాణ్యత తగ్గడం, సోషల్ మీడియాలో నకిలీ సమాచారం, అపోహలు వేగంగా వ్యాపించడం ప్రజాస్వామ్య చర్చలకు కొత్త సవాళ్లను సృష్టిస్తున్నాయి. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీల్లో భారత్ ర్యాంకు తగ్గడం ఈ రంగంలో ఉన్న సమస్యలను సూచిస్తోంది. జర్నలిస్టులపై నమోదయ్యే కేసులు, బెదిరింపులు, కొన్నిసార్లు దాడులు కూడా స్వేచ్ఛ పట్ల ఆందోళనలు వెలిబుచ్చుతున్నాయి. పత్రికా స్వేచ్ఛను కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని బలపరచడం. మీడియా నిష్పక్షపాతంగా పనిచేయడం, ప్రభుత్వాలు విమర్శలను ఆమోదించగలగడం, ప్రజలు నిజమైన సమాచారాన్ని కోరుకోవడం.. ఇవన్నీ కలిసి ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తా యి. జర్నలిస్టులు సత్యం పక్షాన నిలబడినప్పుడు, పత్రికలు బాధ్యతతో వ్యవహరించినప్పుడు, పాఠకులు వాస్తవాలను తెలుసుకోవాలనే ఆసక్తిని చూపినప్పుడు.. దేశ ప్రజాస్వామ్యం మరింత పటిష్ఠమవుతుంది. జాతీయ పత్రికా దినోత్సవం.. ఈ విలువల్ని గుర్తు చేస్తూ, మీడియా స్వేచ్ఛకు సమాజం మొత్తం బాధ్యత వహించాల్సిన అవసరాన్ని తెలియజేస్తుంది.

## కాంగ్రెస్ వల్లే మహా బీ‘హార్’



బీహార్ ఎన్నికల ఫలితాలు ఇట్లా వస్తాయని ఎవ్వరూ కనీసం ఊహించలేదు. విపక్ష పార్టీలు ఇంతలాదెబ్బతింటాయనే ఆలోచన కూడా బహుశా అధికులకు రాలేదు. ప్రజల మనస్సులో ఉన్న భావం ఏమిటో అధికార, విపక్షాలు కూడా అన్ని ఎగ్జిట్ పోల్స్ సైతం ఈ స్థాయి విజయం ఎన్డీయే సొంతమవుతుందని చెప్పలేదు. ఇంత భారీ మెజారిటీని సొంతం చేసుకుంటామని ఎన్డీయే మిత్రులు సైతం అంచనా మీడియా బట్టి అర్థమవుతున్నది. బీహార్ ఎన్నిక ఫలితాలపై కొన్ని విషయాలను ఇక్కడ ప్రస్తావించాలి. అంతేకాదు, వాటిగురించి కొంత లోతుగా చర్చించాలి. భారత రాజకీయాల్లో లాలూ, ములాయం సింగ్‌లు ప్రత్యేక ముద్రను కలిగి ఉన్నారు. వీరిద్దరూ లోహియా రాజకీయా ఆలోచనతో ఉన్నవారు. జయప్రకాశ్ నారాయణ రాజకీయ ప్రభావమూ వీరిపై ఉందని ఉత్తరాది వారు చెప్పుకొంటారు. ప్రస్తుతానికి లాలూ గురించి మాట్లాడుకుందాం. సమోసాలో ఆలు ఉన్నంతవరకు బీహార్‌లో లాలూ ఉంటారని ఆయనే చెప్పుకొన్నారు. ఈ డైలాగ్ కంటే కాస్త వెనక్కి వెళ్తే ‘ఇండియానే ఇందిరా, ఇందిరానే ఇండియా’ అని కాంగ్రెస్ నాయకులు ఒకరు గతంలో సెలవిచ్చారు. వర్తమాన కాలంలో ఈ రెండు మాటలకు కాలం చెల్లింది. ఇంకా చెప్పాలంటే ప్రజల ఆలోచనలకు ఈ డైలాగ్‌లు చాలా దూరం జరిగాయి. ఇప్పుడు ఇందిరాగాంధీ లేరు, కాంగ్రెస్ పార్టీ ఉన్నది. అదిప్పుడు మిణుకు మిణుకు అంటున్నది. ఈ నేపథ్యంలో నుంచి చూసినప్పుడు బీహార్ ఎన్నికల ఫలితాలు గత, వర్తమానంలో మారిన, మారుతున్న రాజకీయ పరిస్థితుల గురించిన అంచనా చర్చకు వస్తుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జేడీలు మహాగఠ్ బంధన్ పేరుతో 243 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేశాయి. కచ్చితంగా ప్రభావం చూపించడమే కాదు, అధికారంలోకి వస్తామని కూడా ఈ కూటమి నాయకులు చెప్పారు. ఎన్నికల ముం దు అనేక సంస్థలు ఈ కూట మి అధికారంలోకి రావచ్చని జోస్యం చెప్పా యి. రాహుల్, తేజస్విలిద్దరూ పోటీ పడి మీడి యా సమావేశాల్లో తమ శక్తి గురించి వివరించారు. ఓటు చోరీ గురించి రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపారు. బీహార్ పోలిం గ్ సందర్భంలో కూడా రాహుల్‌గాంధీ ఓటు చోరీ గురించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా మీడియా కూడా ఈయన మాటలను బాగా హైలైట్ చేసింది. రాహుల్ మాటల ప్రభావం బీహార్ ఎన్నికలపై ఉంటుందని రాజకీయ పండితుల తో సహా అనేకమంది అనుకున్నారు. కానీ, ఫలితం మాత్రం ఇట్లా వచ్చింది. డామిట్ కథ అడ్డం తిరిగింది. ‘సర్’ గురించి, దీని చుట్టూతా జరుగుతు న్న పరిణామాల గురించి ఏ స్థాయిలో చర్చ తీసుకువెళ్లినప్పటికీ 65 లక్షల ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల కమిషన్ తప్పు చేసిందని రాజ్యాంగ పీఠికను పట్టుకొని మరీ ప్రచారం చేసినప్పటికీ అక్కడి ప్రజలు ఎందుకో రాహుల్ గాంధీని విశ్వసించలేదు. రాహుల్ సుడిగాలి పర్యటనలు చేసి ప్రచారం చేసిన 110 నియోజకవర్గాల్లో ఒక్కచోట కూడా గెలవలేదంటే ఆయన మాటలను ఇక్కడి ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదనే విషయం తేటతెల్లమవుతున్నది. గత సార్వత్రిక ఎన్నికల కంటే కూడా తక్కువ స్థానాలకు పరిమితమై బలమైన విపక్షంగా కూడా మహాగఠ్ బంధన్ నిలువలేకపోయింది. గత ఎన్నికల్లో 112 సీట్లు సాధించి తృటిలో అధికార పీఠాన్ని కోల్పోయిన ఈ మహాకూటమి ఈసారి కేవలం 35 సీట్లకు పరిమితమవడాన్ని చూస్తే వారు తిరోగమన దిశగా ప్రయాణం చేస్తున్నారని ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సీట్ల షేరింగ్ నుంచి మొదలు ప్రచారం వరకు మహాగఠ్ బంధన్ నాయకుల మధ్య సమన్వయం లోపించిందని చెప్పవ చ్చు. అంతేకాదు కాంగ్రెస్‌తో పొత్తు వల్లనే లాలూ పార్టీ నిండా మునిగిందనే చర్చ ఇప్పు డు భారీ ఎత్తున జరుగుతున్నది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రభావం చూపించిన రాహుల్ చరిష్మా ఇప్పుడు తగ్గిందని ఫలితాల ను చూస్తే తెలుస్తున్నది. దానికితోడు లాలూ కుటుంబానికి గుండారాజ్ అన్న ముద్ర శరాఘాతంలా మారింది. 1990- 2004 మధ్యకాలంలో బీహార్‌లో కొనసాగిన అరాచక పాలనను ఇక్కడి ప్రజలు ఇంకా మర్చిపోలేదా అనే సందేహం కలుగకమానదు. కుల ఘర్షణలు, కిడ్నాప్‌లు అప్పట్లో పెద్ద చర్చనీయాంశాలు. రాష్ట్రంలో పాలన ఉన్నదా, లేదా? చర్చ కూడా జోరుగా సాగిం ది. నాడు లాలూ ఇంటి నుంచే కిడ్నాపర్లు బేరసారాలు ఆడేవారని కూడా చెప్తుంటారు. ఆ పాపభారాన్ని తేజస్వి యాదవ్ ఇంకా ఎంతో కాలం మోయాల్సి ఉంటుందనేది ఈ ఫలితాలను బట్టి తెలుస్తున్నది. ఎందుకంటే ఈ ఎన్నికల్లో ఆయన సైతం ఓడిపోయే పరిస్థితిని చవిచూశారు. అటూ ఇటూ ఊగిసలాడి చివరికి విజయం వరించింది. ఆయన సోదరుడు నాలుగో స్థానానికి పరిమితమయ్యారు. దీన్నిబట్టి చూస్తే గతంలో జరిగిన దాణా కుంభకోణాన్ని ఇంకా జనం మర్చిపోలేదని తెలుస్తున్నది. అంతేకాదు లాలూ జైలుకు వెళ్లిన తర్వాత ఆయన సతీమణి రబ్రీ సీఎం అయ్యారు. తమ పిల్లలకే రాష్ట్రస్థాయి అవార్డులు ఇప్పించుకున్నారనే అపప్రద ఈ కుటుంబంపై ఉనది. ఇలాంటి అనేక సవాళ్లు తేజస్వి యాదవ్ ఎన్నికల ప్రచారంలో మీడియా ద్వారా ఎదుర్కొన్నారు. తాము ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న సమయంలో కాంగ్రెస్‌తో అదే మైత్రిని కొనసాగించడం వల్ల ఆర్జేడీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఈ ఎన్నికల్లో అరవైకి పైగా స్థానాల్లో పోటీ చేస్తే ఆరు స్థానాల్లో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. ఆ రాష్ట్రంలో ఇక కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టమనే సంకేతం చాలా స్పష్టంగా వ్యక్తమైంది. బీజేపీ రాజకీయ వ్యూహం ముందు రాహుల్, తేజస్వి యాదవ్‌లు తేలిపోయారు. వారి గెలుపును నిలువరించలేకపోయారు. బీహార్ రాజకీయాల్లో తిరుగులేని నేతగా నితీశ్ కుమార్ నిలబడుతున్నారు. ఏడు పదులు దాటిన వయస్సులో కూడా ఆయన రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. ఆయనను పక్కకు పెట్టకుండా బీజేపీ నాయకులు రాజకీయంగా పావులు కదుపుతున్నారు. ఒకటి అరా స్థానాల నుంచి నేడు రాష్ట్రంలో సింగల్ లార్జెస్ట్ పార్టీగా

# చిలకలూరిపేట ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ శుభాకాంక్షలు



చిలకలూరిపేట **అక్షర విజేత :** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గంలోని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పాత్రికేయులకు జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు, నియోజకవర్గంలో అహర్నిశలు శ్రమిస్తున్న మీడియా యోధులు అందరికీ ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజానికి సత్యాన్ని చూపే అద్దంఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ, "పత్రికా రంగం సమాజానికి సత్యాన్ని చూపే అద్దం లాంటిది. ప్రజాస్వామ్యానికి రక్షకురాలిగా నిలుస్తూ, ప్రజల సమస్యలను ప్రపంచం ముందుకు తీసుకువచ్చే శక్తి మీడియాకు మాత్రమే ఉంది," అని కొనియాడారు.మీడియా యోధులకు వందనం నిజం కోసం అడుగడుగునా పోరాడుతూ, నిష్పక్షపాతంగా ప్రజల స్వరాన్ని వినిపిస్తున్న ప్రతి పాత్రికేయునికి మనస్ఫూర్తిగా వందనం తెలిపారు. "వాస్తవాలను వెలుగులోకి తేవడం, అణగారిన వర్గాల సమస్యలను ముందుకు తీసుకురావడం, సమాజం ఎదుగుదలకు దిశానిర్దేశం చేయడంమీడియా ప్రపంచం నిర్మించే ప్రతిష్టే," అని చరణ్ తేజ పేర్కొన్నారు.సత్యం పట్ల వారి నిబద్ధతకు, కలాల పట్ల కట్టుబాటుకు, ప్రజాస్వామ్యానికి చేస్తున్న నిస్వార్థ సేవకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పత్రికా కుటుంబానికి జ్ఞాపకార్థం, గౌరవార్థం ఈ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ఒక ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధిలో ముఖ్యమంత్రి అసలు రాజీపడరు పత్తిపాటి

సీ.ఆర్ పార్క్ అభివృద్ధి గురించి ఐఏఎస్ అధికారి కృష్ణతేజతో మాట్లాడతాను

స్థానిక సీ.ఆర్.పార్క్ లో వాకర్స్ క్లబ్ నిర్వహించిన వనభోజనాల కార్యక్రమంలో మాజీ ప్రత్తిపాటి.





చిలకలూరిపేట అక్షర విజేత పార్కులు, చెరువులు, శ్మశానాల అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అసలెప్పుడూ రాజీపడరని, పట్టణాలు, గ్రామాల్లోని చెత్తను ఏ రోజుది ఆ రోజే జనావాసాలకు దూరంగా తరలిస్తున్నారని, నగరాలు, పల్లెల శుభ్రతతోనే ప్రజారోగ్యం ముడిపడి ఉందని మాజీమంత్రి , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ లోకి తీసుకొచ్చి, ఆదాయం పెంచి, ప్రజల సంపద పెంచాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఉన్నారని ఆయన చెప్పారు. సీఐఐ సదస్సును విజయవంతంచేసి పెట్టబడులు ఆకర్షించడంలో ముఖ్య మంత్రి సూపర్ సక్సెస్ అయ్యారని ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని సీ.ఆర్ కాలనీ పార్క్ లో వాకర్స్ క్లబ్ అసోసియేషన్ నిర్వాహకులు, సభ్యులు ఆదివారం ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిలకలూరిపేట ఆణిముత్యం ఐఏఎస్ కృష్ణతేజనియోజకవర్గానికి చెందిన ప్రముఖులు, ఉన్నతస్థానాల్లో ఉన్నవారు మన ప్రాంత అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందే ఉంటారని ప్రత్తిపాటి చెప్పారు. ఐఏఎస్ అధికారి కృష్ణతేజ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పడం అందరం గర్వించాల్సిన విషయమన్నారు. చిలకలూరిపేట ఆణి ముత్యమైన కృష్ణతేజ సీ.ఎస్.ఆర్ నిధుల్ని సమాజపురోభివృద్ధికి వినియోగిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. నిన్ననే ఆర్.వీ.ఎస్ పాఠశాల మరమ్మతులు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి కృష్ణతేజ రూ.40 లక్షలు అందించారని తెలిపారు. సీ.ఆర్. పార్కును ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి చేయడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని, అవసరమైతే మున్సిపాలిటీ నిధులు కూడా కేటాయిస్తామన్నారు. ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ప్రహరీ గోడ మరమ్మతులు. రంగులు వేసే పనులు, పార్క్ కు ఎదురుగా టాయిలెట్ల నిర్మాణం, వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు, పార్క్ సంరక్షణకు ఇద్దరు వాచ్ మెన్ లు, నేమ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ నిర్వాహకులు, సభ్యులు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి వినతి కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు పఠాన్ జాఫర్ ఖాన్, గుడిపల్లి సాంబశివరావు, అరెకట్ల కోటి సుబ్బారావు, చిరుమెళ్ళ శ్రీనివాసరావు, రామ సుబ్బారావు, గ్రంథి భాస్కర్ రావు, మోహన్ రావు, మారెళ్ళ అప్పారావు, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు తదితరులున్నారు.

## వెంకటేశ్వరరావు ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



పసుమర్రు అక్షర విజేత నియోజకవర్గం, పసుమర్రు గ్రామానికి చెందిన గుదే వెంకటేశ్వరరావు ( మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు డ్రైవర్ కాలికి ఇటీవల గాయం అవ్వగా, ఈరోజు వారింటికి వెళ్లి, వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

## అండర్ పాస్ వే వద్ద గోతులు పూడ్చివేత



అక్షర విజేత గోపాలపట్నం:: జివిఎంసి 89 వ వార్డు అండర్ పాస్ వె పూర్తిగా గోతుల మయం కావడంతో వాహనచోదకులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వార్డు టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆర్థిక సహాయంతో,క్లస్టర్ ఇన్చార్జి దాడి సురేష్ కూటమి నాయకులు, ఊరి ప్రజల సమన్వయం తొ గోతులను పూడ్చి కొత్తపాలెం పరిసర ప్రాంతాల ప్రజల ఇబ్బందులను తొలగించడంతొ పలువురు ఈ ప్రాంతవాసులు అభినందించారు

## జగన్నాధపురం గ్రామంలో రాములోరు సన్నిధిలో శెట్టి భజన హరి భజన బృందాల గీతాలాపన



కోట నందూరు (అక్షర విజేత).కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం జగన్నాధపురం గ్రామంలో రామాలయ పునర్నిర్మాణము జరిగి నేటికి సంవత్సరమైనా సందర్భంగా రిటైర్డ్ గెజిటెడ్ ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయులు లెక్కల సోమనాయుడు మాస్టారు శెట్టి భజన హరి భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ రామాలయం కోటి 20 లక్షలతో పునర్మా నిర్మాణం జరగడానికి కారణం గ్రామ పెద్దలు, ప్రజలు దాతల సహకారంతో ఇంత సుందరమైన రామాలయాన్ని నిర్మించుకోగలిగామని మా రామాలయంలో రాములవారిని దర్శించుకుని వెళ్తే ఏ పనైనా పూర్తవుతుందని అన్నారు.బజనా బృందాలను లెక్కల సోమనాయుడు మాస్టారు గ్రామ పెద్దల సమక్షంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం లక్ష్యాన్ని నీరుగార్చేలా టిడ్కో

# ఇళ్లను అద్దెకివ్వడమేంటి ప్రత్తిపాటి

**నివాసాలు లేని నిరుపేదలకోసం నిర్మించిన ఇళ్లను నిరుపయోగంగా మార్చడంపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**తాళాలు పొంది ఇళ్లను అద్దెకిచ్చి వేరేప్రాంతాల్లో ఉండేవారి కేటాయింపులు రద్దు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వముందన్న ప్రత్తిపాటి.**

**కూటమి నాయకులు, అధికారులతో కలిసి టిడ్కో గృహాలు తనిఖీ చేసి, నివాసముండే వారిని ప్రశ్నించిన ప్రత్తిపాటి.**





చిలకలూరిపేట **అక్షర విజేత** :2014-19లో టీడీపీ ప్రభుత్వం పట్టణంలోని పేదలకు 5,520 టిడ్కో గృహాల నిర్మాణం ప్రారంభించిందని, పేదలకు నాణ్యమైన ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే గొప్ప ఉద్దేశంతో చేపట్టిన ప్రాజెక్టును గత ప్రభుత్వం నీరు గార్చిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం ఆయన పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో ఉన్న టిడ్కో గృహాల సముదాయాన్ని కూటమి నాయకులు, మున్సిపల్, పోలీస్, గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీచేశారు., ఈ సందర్భంగా అక్కడ నివాసముంటున్నవారిలో ఎక్కువమంది అద్దెదారులేనని, అసలు యజమానులు కాదని గుర్తించిన ప్రత్తిపాటి... ఇళ్ల యజమానుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే వారి వివరణ తీసుకొని, అవసరమైతే ఇళ్లు రద్దుచేయాలని అధికారుల్ని ఆదేశించారు. స్టేజ్-2లోని టిడ్కో ఇళ్ల నిర్మాణపనుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి.. పనుల నాణ్యత, వసతుల కల్పనపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.మార్చి నాటికి 5,520 గృహాల్లో నిజమైన అర్హులు గృహ ప్రవేశాలు చేసేలా చూడండివచ్చే మార్చినాటికి మొత్తం 5,520 ఇళ్లను పూర్తిచేసి, మౌలికవసతులు కల్పించి గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని, లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోకుంటే వారి రిజిస్ట్రేషన్లపై ప్రభుత్వం పునరాలోచన చేస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే 90శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, మౌలిక వసతులు కల్పించాలన్నారు. టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసముండకుండా అద్దెలకు ఇచ్చి, తమకు నచ్చిన చోట నివాసముండటం సరికాదని, అద్దెలు కూడా కట్టలేని నిరుపేదల కోసమే ఇళ్ల నిర్మాణం చేపట్టామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే అర్హులకు 1008 ఇళ్లు కేటాయించడం జరిగిందన్నారు. వారంతా ఇళ్లల్లో ఉంటేనే ఇంటి తాళాలు ఇస్తామని, నివాసం లేకుంటే ప్రభుత్వానికి అప్పగించాలని ప్రత్తిపాటి సూచించారు. 5,500 మంది పేదలు ఉంటారనే దుకాణ సముదాయాలు, ప్రభుత్వ భవనాలు. ఇతరత్రా అన్ని హంగులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేయడం మంచి పద్ధతికాదని ప్రత్తిపాటి సూచించారు. ఇళ్లు పొందినవారి కేటాయింపులు రద్దుచేసి,తక్షణమే అర్హులైన వారికి కేటాయించండి : తోట రాజా రమేష్ (నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్)2014లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆలోచనలకు కార్యరూపమిస్తూ నాటి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇళ్లులేని పేదలకోసం 52 ఎకరాల్లో దాదాపు 5వేల గృహాలు కేటాయించడం జరిగిందని నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ తోట రాజారమేశ్ తెలిపారు. టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసముండకపోవడంతో ఇళ్లలోని వస్తువులు, తలుపులతో సహా దొంగిలిస్తున్నారని చెప్పారు. ఇళ్లు పొందినవారు వాటిని సద్వినియోగం చేసుకోకపోవడంతో అర్హులైన నిజమైన పేదలకు ఇళ్ల మంజూరు జరగడం లేదన్నారు. 52 ఎకరాల్లోని ప్రతి ఇంటిని పరిశీలించి నివాసముండని వారి కేటాయింపులు రద్దుచేసి, అర్హులైన ఇతరులకు ఇళ్లను కేటాయించాలని రాజా రమేశ్ ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కోరారు.పార్కింగ్ స్థలంలో వేసిన షెడ్లను తొలగిస్తాం : మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్. పార్కింగ్ స్థలాన్ని షెడ్లు వేసి ఆక్రమించడంపై మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, ఛైర్మన్ షేక్ రఫాని ఆగ్రహం వ్యక్తంచేశారు. పై అంతస్తుల్లో ఉండేవారికోసం కేటాయించిన స్థలాల్ని కింద ఉండేవారు తమ అవసరాలకు వాడుకోవడం సరికాదని, అలా చేస్తే వారు వేసిన షెడ్లను పూర్తిగా తొలగిస్తామని వారు నివాసముండే వారిని హెచ్చరించారు. టిడ్కో గృహాల పరిశీలనకు వెళ్లిన వారిలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జనసేన పట్టణ అధ్యక్షులు మునీర్ హాసన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్ , జంగా వినాయకరావు, మురకొండ మల్లిబాబు, పట్టణ సిఐ రమేష్, టిడ్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఏకత్వానికి నిదర్శనం కార్తీక వన సమారాధన ఉత్సవం

**సాంప్రదాయ సింధూరం చిందించిన యాదవుల వన సమారాధన**

**ఆనందోత్సవాలతో యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవం హ్యాపీ రిసార్ట్ లో ఘనంగా జరిగింది.**

**యాదవులందరూ ఐక్యంగా ఉండి విద్యతో ఆర్థిక రాజకీయంగా అభివృద్ధి చెందాలని నాయకులు పిలుపునిచ్చారు**

**మహోత్సవంలో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల్ని అలరించాయి**





మంగళగిరి-అక్షరవిజేత:యాదవుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, వారి అభివృద్ధి కోసం రాజధాని ప్రాంతంలో ఐదు ఎకరాలలో యాదవ భవన నిర్మాణానికి ఐటి విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఇప్పటికే స్థల పరిశీలన చేశారని టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ముందుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి రఘువీరారెడ్డి, బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ లు జ్యోతి ప్రద్వాలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం మంగళగిరి నగర పరిధిలోని హ్యాపీ రిసార్ట్ లో ఆదివారం జరిగిన యాదవుల కార్తీక వన సమారాధన మహోత్సవానికి పల్లా శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యాదవులందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు అడుగులు వేయాలని ఆయన అన్నారు.బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కుటుంబం కులం సమాజం అభివృద్ధి ప్రధానమని విద్యా ఉపాధి వ్యాపార వంటి రంగాలలో రాణిస్తూ యాదవులు రాజకీయ రంగాన్ని కూడా తమ ఎదుగుదలకు సాధనంగా చూడాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి రఘువీరా రెడ్డి మాట్లాడుతూ ఎన్ని కష్టా నష్టాలు వచ్చినా ప్రతి కుటుంబం విద్యకు ప్రాధాన్యత నిచ్చి ఉన్నత చదువులు చదివించుకొని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన తెలిపారు. చీరాల ఎమ్మెల్యే ఆలూరి కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాదవులందరూ ఏకతాటి పైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.యాదవ సమాజం ఐక్యతే శక్తి: కృష్ణ తత్వం మనకు మార్గదర్శకంయాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ చంద్రవంశ క్షత్రియులైన యాదవులు శ్రీకృష్ణ భగవానుని వారసులమనే గర్వంతో జీవించాలని, గీతా బోధనలు నేటి సమాజానికి అత్యవసర మార్గదర్శకమని స్థానికంగా జరిగిన సమావేశంలో వక్త పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీత మానసిక%-%శారీరక ఒత్తిడిని తగ్గించే అమూల్య గ్రంథమని, నిత్యం పఠించటం ద్వారా వివేకం, విజ్ఞానం, ఆత్మవికాసం పెంపొందుతాయని తెలిపారు.ఈ సందర్భంగా యాదవుల జనాభా గణాంకాలను ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా యాదవులు 8.6 శాతం నుండి 20 శాతం మధ్య ఉన్నారని, బీహార్లో 14.26%, ఉత్తరప్రదేశ్లో 19.4%, ఆంధ్రప్రదేశ్లో 10% పైగా ఉన్నారని వివరించారు.మంగళగిరిలో నమోదైన 3.20 లక్షల ఓటర్లలో 35 నుంచి 40 వేల వరకు యాదవులు ఉన్నారని, ప్రతి గ్రామంలో యాదవులు సంఘటిత శక్తిగా ఉన్నారని వక్త పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీకైనా మద్దతు ఇస్తే విశ్వాసంతో, నిబద్ధతతో పనిచేసే సమాజం యాదవులేనని అన్నారు..సంఘ ఐక్యతతో ముందుకు సాగితే మరింత శక్తివంతమైన సామాజిక స్థానం సిద్ధిస్తుందని పేర్కొన్నారు......మంగళగిరి నియోజకవర్గంలోని యాదవ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని భక్తి, ఆనందాలతో నిర్వహించారు.ఉదయం కార్యక్రమాలు గోపూజతో ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తి శ్రద్ధలతో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతాన్ని మహోత్సాహంతో పూర్తి చేశారు.కుటుంబ సమేతంగా హాజరైన యాదవులు వన సమారాధన వాతావరణాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలు%-%పెద్దల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటలు సందడి చేశాయి. ప్రముఖ యాంకర్లు కార్యక్రమానికి వన్నె తెచ్చారు. పిల్లల పాటలు, నృత్యాలు, ఆటపాటలు వేదికను కేరింతలతో ప్రకాశింపజేశాయి.యాదవుల ఐక్యత, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా ఈ వన సమారాధన నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు... వన సమారాధనకు వచ్చిన అతిథులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ యాదవుల వన సమారాధన మహోత్సవంలో కుటుంబ సభ్యులతో సహా అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహారావు యాదవ్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, తాళ్ల వెంకటేష్ యాదవ్, మాగంటి సుధాకర్ యాదవ్, దానబోయిన సుందర్రావు యాదవ్, తుళ్ళి మిల్లి రామకృష్ణ యాదవ్, తోటా పార్థసారథి, రుద్రూ శ్రీనివాసరావు, పేరుబోయిన వెంకటేశ్వరరావు, పల్లబోతుల శ్రీనివాసరావు, ఆరుద్ర భూలక్ష్మి, చావలి ఉల్లయ్య, తోటా సాంబయ్య, కుర్ర శ్రీనివాసరావు, తోటా శివరామకృష్ణ, ఎర్రాకుల తులసీరామ్ యాదవ్, తాడిపోయిన భాస్కరరావు, చింకా కోటేశ్వరరావు, దానబోయిన శంకర్రావు, తోట శివశంకరరావు, దొడ్డక కృష్ణ, తాడిబోయిన సుబ్బారావు, తాడిబోయిన సురేష్, పసుపులేటి రవి, ఆల శివాజీ, నియోజకవర్గంలోని యాదవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



ప్రత్తిపాడు ప్రతినిధి: **(అక్షర విజేత)** : ఏలేశ్వరం పట్టణంలొ నానిశెట్టి వీర వెంకట నారాయణరావు మూడవ వర్ధంతిని పురస్కరించుకుని వివేకానంద సేవ సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు సంఘ సభ్యులకు ఆధ్వర్యంలో నానిశెట్టి వీరవేంకట నారాయణరావు మెమోరియల్ నానిశెట్టి చరటబుల్ ట్రస్ట్ ప్రారంభించడం జరిగింది.ఈ మేరకు వారి కుమారులు నానిశెట్టి మణికంఠ ,నానిశెట్టి వీరాంజనేయ సాయిరాం అలాగే వారి మావయ్య, మోటుపల్లి హరినాధ కృష్ణ మరియు వారి బావమరిది మోటుపల్లి జనార్దణరావు ఉంచి వారి కుటుంభం సభ్యులు మరియు వివేసినంద సేవా సమితి సభ్యులు అందరు కలిసి ఏలేశ్వరం నగర పంచాయితీ లొ పారిశుద్ధ కార్మికులందరికి సన్మాన కార్యక్రమము అలాగే భోజనం పంపిణి కార్యక్రమాము చేయడము జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి నాన్న ఎన్నో సేవ కార్యక్రమములు చేసారని ఇలాంటి కార్యక్రమములు చేయుటకు వారి తండ్రిగారే వారికి స్ఫూర్తి అని అందరి సహాయ సహకారలు ఉంటే తాము పుట్టి పెరిగిన ఊరు కీ ముందుముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమములు చేస్తామని వారికి సహకరించి వారి అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లొ ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చైర్మన్ వాగు రాజేష్, శ్రీను,వాగు భాదరీష్,రాతిక్రింది సతీష్,పాబోలు వెంకట వినోద్ బాబు, పెండ్యాల రాజు,శివప్రసాద్,పిల్లి ఏసుకుమార్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హరి రామ సంకీర్తన భజన బృందానికి చిరుసత్కారం...





కోటనందూరు **(అక్షర విజేత)** : కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో హరి రామ సంకీర్తన భజన బృందానికి ప్రముఖ వ్యాపారవేత్తలు వెలగా సత్యానందం మరియు వీరి కుమారుడు వెలగా వెంకటకృష్ణాజి దంపతులు చిరుసత్కారం చేశారు. ఈ భజన బృందం కార్తీకమాసంలో ప్రతిరోజు తెల్లవారుజామున గ్రామ పురవీధులలో హరి రామ సంకీర్తన కావిస్తారు. ఈ సంకీర్తన గ్రామ పురవీధులలో గానం చేయడం వలన ప్రజల సుఖసంతోషాలతో ఉంటారని, పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయని, శివ కేశవులు ఆశీస్సులు అందరిపైనా ఉంటాయని తెలియజేశారు. భజన బృందానికి వెలగా వారి కుటుంబం సత్కరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## చంద్రబాబు నేతృత్వంలో పెట్టుబడిల హబ్ గా ఆంధ్రప్రదేశ్... ప్రభుత్వ విప్ దివ్య.



కోటనందూరు **(అక్షర విజేత)** : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం జగన్ రెడ్డి విధ్వంసకర పాలనతో బెంబేలెత్తి ఆంధ్రప్రదేశ్ నుంచి పలాయనం చిత్తగించిన పారిశ్రామిక దిగ్గజాలు చంద్రబాబు సమర్ధవంత పాలనకు ఆకర్షించి తిరిగి పెట్టుబడులతో తిరిగి వచ్చేందుకు సంసిద్ధం అవుతున్నారని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు. ఇందుకు విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు అద్దం పడుతుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మక శ్రమకు నిరూపణకు ఈసదస్సు నిలిచిందని ఇవాళ ప్రతికా ప్రకటనలో యనమల దివ్య హర్షం వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి దురంహక పాలనతో కుదేలయిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితి చంద్రబాబు రేయింబవళ్ళు శ్రమించి గాడిలోకి తీసుకొచ్చారని పేర్కొన్న యనమల దివ్య ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మలిచారని,సీఐఐ సదస్సు ద్వారా ఏపీ పెట్టుబడుల యుగానికి పునాదులు నిర్మించడంతో పాటు ఆంధ్ర ప్రదేశ్ వైపు గ్లోబల్ దృష్టి మళ్ళీ పడిందన్నారు. పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంలో నిలపడంలో ముఖ్య మంత్రి చంద్రబాబు విజన్ ఫలించిందన్నారు.రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ఇలా మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా ఐటీ మంత్రి నారా లోకేష్ కంపెనీలను గైడ్ చేయడం ఆయన పాలనా దక్షతకు ప్రతీకగా నిలిచిందన్నారు.అన్ని రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుచరిస్తుంటే ముఖ్యమంత్రి వ్యూహాత్మక నిర్ణయాలతో ఏపీ ఇతర రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో రాష్ట్రం వైపు పెట్టుబడులతో పరిశ్రమలు తొంగి చూస్తున్నాయని యనమల దివ్య అన్నారు.రెండు రోజుల్లో భారీ ఒప్పందాలు కుదుర్చుకుని పెట్టుబడుల వర్షం కురిసిందంటే దటీజ్ చంద్రబాబు లోకేష్ ల స్పష్టమైన విజన్ అని ఆమె పేర్కొన్నారు.సీఐఐ సదస్సు లో మొత్తం 613ఒప్పందాల ద్వారా 13,25,716 కోట్ల పెట్టుబడులు సాధించడం ద్వారా భవిష్యత్తులో 16,13,188 ఉద్యోగాల లభ్యత చేకూరుతుందని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.సదస్సుకు ముందురోజే పారిశ్రామిక వేత్తలు 3,65,304 కోట్లతో ముందుకు రావడం హర్షణీయని, ఈ పెట్టుబడులతో మరో 1,26,471 ఉద్యోగ అవకాశాలు సృష్టించే 35 సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయని దీని బట్టి చూస్తే చంద్రబాబు సామర్థ్యం పై పారిశ్రామిక వేత్తలకు పరిపూర్ణమైన నమ్మకం ఏర్పడినట్టు తేటతెల్లం అవుతుందన్నారు చంద్రబాబు లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ అభివృద్ధి ట్రాక్ లో పడినట్టు నిరూపితమైందని యనమల దివ్య పేర్కొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా చింతలపూడిలో

# ఘనంగా కాపు వన సమారాధన



, చింతలపూడి: **(అక్షర విజేత) :** చింతలపూడి పట్టణంలో శెట్టి వారి గూడెం రోడ్ లోని మామిడి తోట నందు శ్రీకృష్ణదేవరాయ చింతలపూడి పట్టణ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో కాపు కార్తీకమాస వనభోజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వనసమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) , ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు , ఏలూరు ఏ.ఎం.సి. చైర్మన్ శ్రీ మామిళ్ళపల్లి పార్థసారధి గారు, చింతలపూడి ఏ.ఎం.సి చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు మరియు చిన్నమిల్లి వెంకట రాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వీరికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. చిన్నారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళామణులకు రకరకాల ఆటపోటీలను నిర్వహించి పలువురికి పట్టు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా చింతలపూడి కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనభోజన కార్యక్రమాలు ఒక కుటుంబం లాగా అందరూ సమిష్టిగా ఒక వద్దకు చేరుకొని ఒకరోజు ఉల్లాసంగా ఉత్సాహంగా గడపటానికి అనువుగా ఈ కార్తీకమాసం వన సమారాధన ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే కాపులందరూ కూడా కలిసిమెలిసి ఉంటూ, కులాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు. మన కులాన్ని కాపాడుకుంటూనే ప్రతి కులాన్ని గౌరవిస్తూ, జీవనం సాగించాలని మనమందరం ఒకటే అన్న భావన ప్రతి ఒక్కరులోనూ ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, కొత్తపూడి శేషగిరి రావు, తోట శివ నాగరాజ (నాని) , మంచినపల్లి రాఘవేంద్రరావు, ముత్యాల శ్రీనివాస్ (చిన్ని), తోట పూర్ణచంద్రరావు, కోట శ్రీనివాస్, బొల్లం శంకర్, భారీ సంఖ్యలో కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# సురేష్ కుమార్ మాస్టారు సర్వీస్ 25 ఏళ్లు.

## ఘనంగా సత్కరించిన సిబియం చర్చ్ సంఘ సభ్యులు......



కోట నందూరు **(అక్షర విజేత):** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు గ్రామానికి చెందిన నందిక సురేష్ కుమార్ బాబు మాస్టర్ టీచరుగా 25 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసుకున్నారు. 2000 డీఎస్సీలో ఉద్యోగం సాధించి తుని మున్సిపల్ పాఠశాలలో ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా తను పనిచేస్తున్న పాఠశాల సిబ్బంది మరియు సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కోటనందూరు సిబియం చర్చి సంఘ సభ్యులు కూడా ఘనంగా సత్కరించారు. సురేష్ కుమార్ మాస్టారు సిబియం చర్చి ప్రెసిడెంట్ గా కూడా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ నాకు 23వ సంవత్సరంలోనే ఉద్యోగం వచ్చిందని నేటితో 25 సంవత్సరాలు పూర్తి అవుతుందని నా సర్వీస్ లో ఇంతవరకు ఎటువంటి రిమార్కులు లేవని ఇదంతా దేవుని కృప అని, నన్ను అభిమానించి సత్కరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో విద్యారంగానికి సిబియం చర్చ్ సంఘ సభ్యులకు మరింత సేవ చేసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ డా. ఏం మరిడియ్య, తుని ఫీల్డ్ సెక్రెటరీ ఎన్ జాన్ విక్టర్, కార్యవర్గం, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపాలెం గౌరి యువత పిక్నిక్ సందడి



గోపాలపట్నం: **(అక్షర విజేత):** :నేటి కాలంలో నిత్యం బ్రతుకు పోరాటంలొ విధులతో సతమత మయ్యే యువత కార్తీకమాసంలో లొ పుణ్యం పురుసార్ధం దక్కుతుందనె ఆలోచనతో కుటుంబ సభ్యులు తోను స్నేహితులతోను కలిసి పంక్తి భోజనాలు చేస్తూ కష్టసుఖాలు పంచుకుంటూ ఒక నిర్దేశిత ప్రదేశం లొ కలవటాన్ని పిక్నిక్ లేదా అన్న సమారాధన అంటాము,ఈ అన్నసమారాధన లేదా పిక్నిక్ లు కార్తీకమాసంలో ఎక్కువగా ఏర్పాటు చేస్తుంటారు, కొత్త పాలెం గౌరి యువత ఇటువంటి పిక్నిక్ ని ఆదివారం కొత్తపాలెం శివారు ప్రాంతంలొ పంప్ హౌసు దగ్గర ఏర్పాటు చేసుకున్నారు,ఈ పిక్నిక్ లొ కొత్తపాలెం యువత అధిక సంఖ్యలో పాల్గొని పలు కార్యక్రమాలలొ భాగస్వామ్యులు కావడం ద్వారా ఆనందంగా ఉదయం నుండి సాయంత్రం వరకు గడిపారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ సంఘంలో యువత అభివృద్ధి కి పలుసూచనలు చేసారు, కార్యక్రమంలో కొత్తపాలెం గౌరి యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ అన్నసమారాధన లొ పాల్గొన్న సి.పి



గోపాలపట్నం: **(అక్షర విజేత):** : విశాఖ 89 వ వార్డు భగత్ సింగ్ నగర్ లొ వెలసిన శ్రీ శ్రీ శ్రీ గణపతి సహిత గౌరీ కేదారేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆదివారం కార్తీక అన్నసమారాధన కార్యక్రమాన్ని స్థానికులు ఏర్పాటు చేశారు,కార్యక్రమంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి పాల్గొని వచ్చిన భక్తులకు అన్న వితరణ గావించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు,కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు, కార్యక్రమంలో స్థానిక యువత పెద్దలు పాల్గొన్నారు.

# భారతదేశంలో గ్రంథాలయ చట్టాలు ఒక విశ్లేషణాత్మక పరిశీలన



### 1. పరిచయం: రాజ్యాంగ ఆధారం-ముఖ్య ఉద్దేశ్యం:

అక్షర విజేత భారతదేశంలో గ్రంథాలయ చట్టాలు అంటే, ప్రజా గ్రంథాలయాలను స్థాపించడానికి, నిర్వహించడానికి, నిర్వహణకు, సమర్థవంతంగా పని చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చేసే పబ్లిక్ లైబ్రరీల యాక్ట్‌లు. భారత రాజ్యాంగం ప్రకారం, గ్రంథాలయ సేవలు రాష్ట్ర జాబితాలో ఉండటం వల్ల, రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే కేంద్రపాలిత ప్రాంతాలు తమ స్వంత గ్రంథాలయ చట్టాలను చేయాలి. పబ్లిక్ లైబ్రరీ యాక్ట్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే, రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు బాగా నిర్వహించబడిన, సమగ్రమైన, రాష్ట్రవ్యాప్త ప్రజా గ్రంథాలయాల నెట్‌వర్క్‌ను సృష్టించడం. ఇది పౌరులందరికీ జ్ఞానాన్ని , సమాచారాన్ని ఉచితంగా ఏలాంటి వివక్షతలు లేకుండా సమ దృష్టితో అందిస్తుంది. అలాంటి చట్టాలు ప్రజాస్వామ్య సమాజంలో స్థిరమైన, ఏక రూపమైన(యూనిఫామ్ గా) ఒక తీరుగా ప్రజా గ్రంథాలయ సేవలను అందిస్తుంది. భారత రాజ్యాంగంలో గ్రంథాలయాలు రాష్ట్ర బాధ్యతగా ఉండటం వల్ల, కేంద్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యక్షంగా చట్టాలు చేయదు. అందుకు బదులుగా, ప్రతి రాష్ట్రం తన సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక అవసరాలకు అనుగుణంగా చట్టాలను రాష్ట్రాలే తమకు తామే రూపొందించుకోవాలి. ఉదాహరణకు, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి చట్టాలు చేశాయి, ఇవి గ్రంథాలయాలను బలోపేతం చేశాయి. ఈ చట్టాల ఉద్దేశ్యం కేవలం గ్రంథాలయాలు స్థాపించడమే కాదు, వాటిని సమాజంలో జ్ఞాన వ్యాప్తికి ముఖ్యమైన సాధనాలుగా మార్చడం. ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు, విద్య, వినోదం మరియు సమాచారం కోసం ఈ గ్రంథాలయాలపై ఆధారపడతారు. ఈ చట్టాలు లేకుండా, గ్రంథాలయాలు అనిశ్చితంగా మరియు అసమర్థంగా మిగిలిపోతాయి, ఇది సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది.

### 2. గ్రంథాలయ చట్టాల అవసరం ఎందుకు?:

ప్రపంచవ్యాప్తంగా గ్రంథాలయ చట్టాల ప్రాముఖ్యతను యునెస్కో పబ్లిక్ లైబ్రరీ మానిఫెస్టో (1994) హైలైట్ చేస్తుంది. ఇది ప్రజా గ్రంథాలయాలు జాతీయ మరియు స్థానిక అధికారుల బాధ్యత అని, "నిర్దిష్ట చట్టాలతో సపోర్ట్ చేయబడాలి మరియు జాతీయ మరియు స్థానిక ప్రభుత్వాలచే ఫైనాన్స్ చేయబడాలి" అని చెబుతుంది. భారతదేశంలో, ఇలాంటి చట్టాలు చేయకముందు, ప్రజా గ్రంథాలయాలు స్వచ్ఛంద సంస్థలు లేదా స్థానిక సంస్థలచే నడపబడేవి. అవి గణనీయమైన లోపాలతో బాధపడేవి, ఆ లోపాలను తొలగించి చట్టాలు సరిచేయడానికి ఉద్దేశించబడ్డాయి. ఇవి స్వచ్ఛంద ప్రయత్నాలు, సబ్‌స్క్రిప్షన్లు లేదా డొనేషన్లపై ఆధారపడేవి, ఇవి ఆధునిక అవసరాలకు ,సమర్థవంతమైన సేవల నిర్వాహణకు ఆ కొద్ది పాటి నిధులు సరిపోవు. ఉదాహరణకు, ఒక గ్రంథాలయం ప్రారంభంలో ఉత్సాహంతో మొదలైనా, డొనేషన్లు తగ్గిపోతే అది మూసివేయబడుతుంది. ఇది సేవలు అందరికీ అందుబాటులో లేకుండా చేస్తుంది. అనియమితమైన నిర్వహణ: గతంలో గ్రంథాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండేది, స్పష్టమైన అధికారం వనరులు లేకుండా. ఎవరు బాధ్యతలు తీసుకోవాలి అనేది అస్పష్టంగా ఉండేది. ఇది అసమర్థతకు దారితీస్తుంది. స్థానిక సంస్థలు ఇతర ప్రాధాన్యతలతో గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేసేవి. సేవలు తరచుగా సభ్యులకు మాత్రమే పరిమితమై ఉండేవి. గ్రంథాలయాలు స్థిరత్వం మరియు విస్తరణకు అవకాశాలు (స్కోప్) లేకుండా ఉండేవి. స్థాపకుల ఉత్సాహం తగ్గిపోయిన తర్వాత అవి తరచుగా మసకబారేవి. ఉదాహరణకు, ఒక చిన్న గ్రామంలోని గ్రంథాలయం పుస్తకాలు లేకుండా మిగిలిపోయి, పిల్లలు విద్యా అవసరాలకు దూరమవుతారు. సాధారణ ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ శాశ్వత మరియు సమగ్ర వ్యవస్థను సృష్టించడానికి సరిపోదు. సమగ్ర చట్టం అవసరం ఎందుకంటే:సరైన పరిపాలన మరియు పర్యవేక్షణ బాడీని సృష్టించడానికి, ఇది ఎగ్జిక్యూటివ్ పవర్లతో ఉంటుంది. ఇది నిర్వహణను సమర్థవంతం చేస్తుంది. మొత్తం రాష్ట్రంలో బాగా నిర్వహించబడిన ప్రజా గ్రంథాలయ నెట్‌వర్క్‌ను స్థాపించడానికి, ఇది గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విస్తరిస్తుంది. ఇది అన్ని ప్రాంతాల్లో సమాన సేవలను హామీ ఇస్తుంది. స్థిరమైన మరియు శాశ్వతమైన ఫైనాన్స్ మూలాన్ని అందించడానికి, ఇది కీలకమైన విధిని (ఫంక్షన్) నిర్వర్తిస్తుంది. ఫండింగ్ లేకుండా గ్రంథాలయాలు జీవించలేవు కనుక ప్రభుత్వ గ్రాంటులు అందిస్తాయి .గ్రంథాలయ సేవలలో నిర్వహణ లో ఒకే విధమైన విధి విధానాలతో సమర్థవంతంగా ఒకే స్థాయితో ( స్టాండర్డ్ ) నిర్వహించడానికి, నాణ్యత కలిగిన హామీని ఇస్తుంది. పనితీరు మరియు ఫైనాన్స్‌లకు అకౌంటబిలిటీని హామీ చేయడానికి, ఇది దుర్వినియోగాన్ని నివారిస్తుంది. ఉదాహరణకు, ఆడిట్‌లు మరియు పబ్లిక్ ఇన్‌స్పెక్షన్ ద్వారా పారదర్శకతను పెంచుతుంది. అవసరాలు గ్రంథాలయాలు సమాజంలో జ్ఞాన కేంద్రాలుగా మారడానికి సహాయపడతాయి, ముఖ్యంగా డిజిటల్ యుగంలో సమాచార అసమానతలను తగ్గించడానికి ఈ పద్ధతులు చాలా అవసరం.

### 3. పబ్లిక్ లైబ్రరీల యాక్ట్ - అవసరమైన ఫీచర్లు

భారతీయ పరిస్థితులకు అనుకూలమైన ఆధునిక పబ్లిక్ లైబ్రరీల యాక్ట్ సమర్థవంతంగా ఉండాలంటే అనేక అవసరమైన భాగాలను కలిగి ఉండాలి. ఒక మోడల్ యాక్ట్ డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ యొక్క ఐదు గ్రంథాలయ శాస్త్ర నియమాలకు రూపమిస్తుంది, ఇవి గ్రంథాలయాలు అందరికీ అందుబాటులో ఉండాలి, పుస్తకాలు సరైన వినియోగానికి, మొదలైనవి. ప్రీయాంబుల్ యాక్ట్ యొక్క ఉద్దేశ్యాలను స్పష్టమైన మరియు సంక్షిప్తమైన స్టేట్‌మెంట్ రూపంలో రాయండి ఉంటుంది. ఇది చట్టం యొక్క లక్ష్యాలను వివరిస్తుంది, ఉదాహరణకు, "ప్రజలకు ఉచిత జ్ఞాన ప్రవేశాన్ని అందించడం మరియు గ్రంథాలయ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం" మొదలైనవి స్పష్టంగా నియమ, నిబంధనలు లిఖిత పూర్వకంగా ఉంటాయి. రాష్ట్ర స్థాయి అథారిటీ: రాష్ట్ర గ్రంథాలయ అథారిటీని అపెక్స్ బాడీగా ఏర్పాటు చేయడం, సాధారణంగా గ్రంథాలయాల ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన. ఈ యాక్ట్‌ను అమలు చేయడం, గ్రంథాలయ సేవలను ప్రమోట్ చేయడం జరుగుతుంది. ఎగ్జిక్యూటివ్ డ్యూటీలను చేపట్టుతుంది. ఇది నిర్ణయాలు తీసుకోవడానికి వివిధ నిపుణులు, అధికారులను కలిగి ఉంటుంది. ప్రొఫెషనల్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీల పోస్ట్‌ను సృష్టించడం, మొత్తం ప్రజా గ్రంథాలయ వ్యవస్థను పర్యవేక్షించడం, నియంత్రించడం. ఇది గ్రంథాలయ శాస్త్రంలో నిపుణుడిని నియమించడం ద్వారా సమర్థవంతమైన నిర్వహణను హామీ ఇస్తుంది. పిరమిడ్ స్ట్రక్చర్‌లో గ్రంథాలయాలను స్థాపించడానికి ప్రావిజన్, రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నెట్‌వర్క్ సృష్టించడం. ఉదాహరణకు, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, డిస్ట్రిక్ట్ లైబ్రరీలు, బ్లాక్ లెవల్ మరియు విలేజ్ లైబ్రరీలు, ఇవి ఒకదానితో ఒకటి కనెక్ట్ అయి ఉంటాయి. సాధారణ మరియు శాశ్వతమైన ఫండ్‌ల ఫ్లోను హామీ చేయడానికి క్రూషియల్ కాంపోనెంట్. ఇది గ్రంథాలయాల జీవితానికి మూలం. మోస్ట్ క్రిటికల్ ఫీచర్, ప్రాపర్టీ ట్యాక్స్, హౌస్ ట్యాక్స్ మరియు వెహికల్ ట్యాక్స్ వంటి ట్యాక్స్‌లపై సర్‌చార్జ్‌గా లైబ్రరీ సెస్‌ను కలెక్ట్ చేయడానికి మాండటరీ ప్రావిజన్. శ్రీ కె.పి. సిన్హా అధ్యక్షతన అడ్వైజరీ కమిటీ ఫర్ పబ్లిక్ లైబ్రరీలు "కేవలం సెస్ మాత్రమే గ్రంథాలయ ఫైనాన్స్‌కు స్థిరమైన బేస్‌ను అందిస్తుంది" అని ముగించింది. ఇది స్థానిక ట్యాక్స్‌లతో లింక్ అయి, ఆటోమేటిక్ ఫండింగ్‌ను అందిస్తుంది. స్టేట్ గవర్నమెంట్ నుండి గ్రాంట్‌లకు ప్రావిజన్, తరచుగా సెస్ ద్వారా కలెక్ట్ అయిన మొత్తాన్ని మ్యాచ్ చేయడం. ఇది సెంట్రల్ సపోర్ట్‌ను పెంచుతుంది. ప్రొఫెషనల్ స్టేట్ లైబ్రరీ సర్వీస్ క్యాడర్‌ను సృష్టించడానికి ప్రావిజన్ ఉంది. అందరూ గవర్నమెంట్ సర్వెంట్లుగా గుర్తించబడతారు. ఇది నైపుణ్యవంతమైన స్టాఫ్ కు హామీ ఇస్తుంది, ట్రైనింగ్ మరియు ప్రమోషన్‌లతో ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వలే నియమం నిబంధనలు పాటించాలి. వ్యవస్థ యొక్క కార్యకలాపాలు మరియు అకౌంట్‌లు పబ్లిక్ ఇన్‌స్పెక్షన్ మరియు ఆడిట్‌కు ఓపెన్‌గా ఉండేలా క్లాజులు ఉంటాయి. ఇది పారదర్శకతను పెంచుతుంది మరియు ఆర్థిక దుర్వినియోగాన్ని నివారిస్తుంది. రాష్ట్రంలో ప్రచురించబడిన పుస్తకాలు మరియు న్యూస్‌పేపర్ల లీగల్ డిపాజిట్‌కు ప్రావిజన్. ఇది గ్రంథాలయాలలో సమాచారాన్ని సంరక్షించడానికి సహాయపడుతుంది, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతుంది. ఈ ఫీచర్లు కలిసి గ్రంథాలయాలను సమర్థవంతమైన, స్థిరమైన మరియు ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తాయి, భారతదేశంలో విద్య మరియు సమాచార వ్యాప్తిని పెంచుతాయి. డాక్టర్. జీ. రాధికా రాణి , అసిస్టెంట్ ప్రొఫెసర్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్.

# "ఆపద్బాంధవుడు" సి.ఐ గంగాధరరావు :

- మానవత్వం, సేవాస్ఫూర్తి కలయికగా నిలిచిన పోలీస్ అధికారి.
- ప్రజల భద్రతే ప్రథమ ధర్మం.
- అనాధలకు అండగా. సేవలో మానవత్వం
- ఆపద్బాంధవుడికి మర్రిపాడు మండల ప్రజల హర్షం.





,మర్రిపాడు/నెల్లూరు **(అక్షర విజేత):** : నిజాయితీ, క్రమశిక్షణ, మానవత్వం ఈ మూడు విలువలతో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన సేవా దృక్పథం కలిగిన మన ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర రావు , విధుల్లో కఠినత్వం తోపాటు హృదయంలో కరుణ కలగలిసి, అనాదల నుండి, మానసిక వికలాంగులు వరకు సర్కిల్ పరిధిలో తారసపడిన అందరి జీవితాల్లో వెలుగునింపుతున్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్‌గా పేరు తెచ్చుకున్న గంగాధర్ రావు .ప్రజలకు అండగా పేదలకు,ప్రమాద సమయంలో. క్షతగాత్రులకు ఆదారంగా. ప్రజల సమస్యలను ప్రజల మధ్యే తెలుసుకునే స్వభావం, నిరుపేద కుటుంబాల పట్ల మమకారం ఆయనకు ప్రత్యేకతని తెచ్చింది. ఎవరికీ హాని చేయని స్వభావం, సేవాస్ఫూర్తి వల్ల సర్కిల్ పరిధిలో ప్రజలు ఆయన్ని.ఆపద్బాంధవుడు గా సంబోధిస్తున్నారు.వాహన దారుల పరిరక్షణకు అహర్నిశం కృషి చేస్తూ సర్కిల్ పరిధిలో బ్లాక్ స్పాట్ గుర్తించి ప్రమాదల కట్టడికి కృషి చేస్తూ పోలీస్ స్టేషన్‌నే ఆదర్శంగా మార్చిన అధికారి. ఆదివారం



కరీంనగర్ కు చెందిన మానసిక వికలాంగుడు శుభాని గత కొన్ని రోజులుగా నెల్లూరు - ముంబై నేషనల్ హైవే పై దిగంబరిగా తచ్చాడుతూ సిఐ గంగాధర్ దృష్టిలో పడ్డాడు అతని గురించి వివరాలు సేకరించి మానసిక వికలాంగుడిగా ఎ. ఎస్ పేట దర్గా కు వచ్చాడని తెలుసుకొని సిబ్బందితో కొత్త దుస్తులు వేయించి, భోజనం పెట్టించి, క్షుద్బాధ ను తీర్చి స్వయంగా తన వాహనంలో దర్గాకు చేర్పించి సురక్షిత ఆశ్రయం కల్పించారు.ఆత్మకూరు పట్టణం లోని కాశినాయన ఆశ్రమం వద్ద ఓ వ్యక్తి రోడ్డుపై ప్రమాదవసాత్తు బైక్ నుంచి క్రింద పడి అపస్మారక స్థితిలోకి జారుకున్నాడు

**విధినిర్వహణల్లోసమయస్ఫూర్తిని ప్రదర్శించి ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడి సమర్థ అధికారిగా అందరి ప్రశంసలు పొందారు**

మానవత్వానికి ఆయన చిహ్నం అని కొనియాడారు.ప్రజలకు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు అంటూ తన సర్కిల్ పరిధిలో అవగాహన కల్పిస్తున్నారు . ఈ చర్యకు స్థానికులు అభినందనలు వెల్లువెత్తించారు.గత కొన్ని రోజుల క్రితం అదృశ్యమైన అమ్మాయిని 24 గంటలలో కుటుంబాలకు చేర్చారు. కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.తన సైలెంట్ సర్వీస్‌తో ప్రేరణాత్మక ఫ్రెండ్లీ పోలీస్ అధికారిగా పోలీస్ వ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు విధులు నిర్వర్తించడం ఒక్కటే కాదు. మానవత్వం చాటడం నిజమైన సేవ.ఆపద్బాంధవుడికి మర్రిపాడు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మయూరభట్టు సూర్యశతకమ్

సంస్కృత సాహిత్య ప్రపంచంలో చాణక్యుడి 'చాణక్య శతకమ్' భర్తృహరి విరచిత 'సుభాషిత త్రిశతి' (నీతి, శృంగార, వైరాగ్య శతకాలు), బాణభట్టు రచించిన 'చండీశతకమ్' ప్రసిద్ధాలు. అయితే మరో గొప్ప శతక కవీ ఉన్నాడు. ఆతడే మయూరభట్టు. తాను రచించిన ఒక్క 'సూర్యశతకమ్'తోనే విశిష్టకవిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించినాడు. 'బిభ్రాణా వామనత్వం ప్రథమమథ తథై వాంశవః ప్రాంశవోవః.. కృచ్ఛాణ్యుచ్ఛాయ హేలోపహసిత హరయే హారిదశ్వా హరన్తు' (సూ.శ.శ్లో.7)- విష్ణువు వలెనే తొలుత వామనత్వాన్ని ధరించి (చిన్నవిగా ఉండి), తర్వాత దీర్ఘమైనవై దేవతల శత్రువైన బలి చక్రవర్తి సామ్రాజ్యాన్ని లాగివేసుకున్నట్టుగా -చీకటి నుంచి విశ్వాన్ని విడిపిస్తూ వ్యాపిస్తున్న సూర్య కిరణాలు మీ (అంటే లోకుల) కష్టాలను హరించుగాక %-% అని కోరుతున్న ఈ శ్లోకం మయూరభట్టు రచించిన 'సూర్య శతకమ్' లోనిది. ఇటువంటి అద్భుత భావనలతో నూరు శ్లోకాలున్న ఈ శతకమ్‌లోని సగం శ్లోకాలను వేర్వేరు కాలాల్లోని ప్రసిద్ధ ఆలంకారికులు, వైయాకరణులూ, నిఘంటు కర్తలూ, వివిధ కవుల శ్లోకాల సంకలనకర్తలూ తమ తమ గ్రంథాల్లో ఉదహరించినారంటే- మయూరభట్టు 'సూర్య శతకమ్' ఎంతటి గొప్ప గౌరవమున్న రచనో తెలుస్తున్నది. ఈ 'సూర్యశతకమ్'తో పాటు 'సూర్యదండకమ్', 'మయూరాష్టకమ్', 'మయూర ముక్తకాలు' మయూరభట్టు రచనలేనని పండిత పరిశోధకులు తేల్చిచెప్పినారు. గుప్తవంశరాజుల తర్వాత- దక్షిణాన నర్మదానది వరకూ విస్తరించిన పుష్యభూతి (వర్ధన) వంశ విశాల సామ్రాజ్యంలో 'ప్రీతికూట' (ఇప్పుడిది బీహార్‌లో గంగా, సోన్ నదుల సంగమస్థలంలో, దేవ్ పట్టణానికి 55 కి.మీ.దూరంలో ఉంది) అనే గ్రామంలో కవి మయూరుడు జన్మించినాడని అంటుంటారు. అక్కడి శాకలద్వీపీయ బ్రాహ్మణులు తాము మయూరభట్టు వంశస్థులమని చెప్పుకొంటుంటారు. ఇంతేకాకుండా గౌరవసూచకంగా ఆ గ్రామం పేరు 'మయూర్'గా మారింది. ఇప్పుడు 'పీరూ'గా పిలవబడుతున్న ఈ గ్రామంలో మయూరకవి పేరుతో సూర్యపూజల పరంపర కొనసాగుతూ ఉంది. క్రీ.శ.14వ శతాబ్దివాడైన బహుముఖ ప్రజ్ఞావంత విద్వాంసుడూ, వైద్యుడూ అయిన శారంగధరుడు పూర్వకవులు రాసిన 4,689 శ్లోకాలను ఒక సంకలనంగా మార్చిన 'శారంగపద్ధతి' గ్రంథంలో 10వ శతాబ్దికి చెందిన నాటకకర్తా, ఆలంకారికుడు రాజశేఖరుడిదిగా చెప్పబడుతున్న- 'అహో! ప్రభావో వాగ్దేవ్యాః యన్మాతంగా దివాకరః శ్రీహర్ష స్యాభవత్సభ్యః సమో బాణ మయూరయోః' %-% ఆహా! వాగ్దేవి ప్రభావమెంత గొప్పనైనది, మాతంగుడు (తక్కువ కులంవాడు) అయినట్టి దివాకరుడు- బాణ మయూర కవులతో సమంగా హర్షవర్ధనుడి ఆస్థానంలో సభ్యుడైనాడు %-% అనే శ్లోకం ప్రకారం మయూరభట్టు సమ్రాట్ హర్షవర్ధనుడి- ఆస్థానకవి అనీ, బాణుడికి సమకాలికుడనీ తెలుస్తున్నది. బాణుడు తాను రాసిన 'హర్ష చరితమ్' గ్రంథంలో తనకున్న 44 మంది బాల్యమిత్రుల్లో మయూరుడు ఒకడనీ, 'జాంగులికో మయూరచ్ఛ' మయూరుడు వృత్తి చేత సర్వవైద్యుడనీ పేర్కొన్నాడు. హర్షవర్ధన మహారాజు పరిపాలనాకాలం (క్రీ.శ.606-647) కనుక మయూరకవి కాలం క్రీ.శ.7వ శతాబ్ది. మయూరుడు సర్వవైద్యుడిగా ఉంటూనే 'చాటుశ్లోకా'లను అద్భుతంగా, ఆశువుగా అవలీలగా చెప్పేకవిగా పండితుల దృష్టిలో పడి హర్షవర్ధన మహారాజు మన్ననలు పొంది ఆస్థానంలో బాణుడి సరసన చేరాడు. మయూరుడి సోదరిని బాణభట్టు పరిణయమాడగా అతడికి శ్వశురు(బావమరిది)డై దగ్గర బంధువైనాడు. 'సూర్యశతకమ్' రచన వెనుక: విధివశాత్తుగానో, శాపవశాత్తుగానో మయూరుడు కుష్ఠవ్యాధిగ్రస్థుడైనప్పుడు ఆత్మీయులెవరో %-% సూర్యదేవారాధనతోనే నీవు వ్యాధిముక్తుడివవుతావని చెప్పగా మయూరుడు 'సూర్యశతకమ్' రచనను ప్రారంభించి, పూర్తిచేసి కుష్ఠవ్యాధి విముక్తుడైనాడని ఒక కథనం. తన అంధత్వం పోగొట్టుకోవడానికి మయూరుడు ఈ శతకరచన చేసినాడని మరో కథనం. బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాల్లో ఉన్న 'దేవ్' పట్టణంలో ఉన్న సూర్యదేవాలయంలో మయూరుడు ఆ కాలంలో తపస్సు చేస్తూ ఈ శతక రచన చేసి మళ్లీ ఆరోగ్యవంతుడైనాడనీ ఇంకో కథనం. 'శీర్ణఘ్రాణాంఘ్రిపాణీ%ో%' (సూ.శ.శ్లో.6) (శిథిలమై విడిపోయిన ముక్కులు, పాదాలూ, హస్తాలూ కలవరూ, వ్రణాలున్న అవయవాలో, ఘరఘరల కంఠస్వరాల పలుకులతో %-% అనేక పాపాల ఫలితంగా ఈ రోగాలతో బాధపడేవారిని ఏ సూర్యుడు మళ్లీ ఎప్పటిలాగే ఆరోగ్యావయవాలను కూరుస్తాడో, ఆ సూర్యుడి కిరణాలు పాపవినాశ మొనరించుగా-) అనే ఈ శ్లోకాన్ని మయూరుడు కుష్ఠవ్యాధి నుంచి విముక్తికే రచన చేసినాడనే కథనానికి బలం చేకూరుస్తున్నది. 'సూర్యశతకమ్' ప్రశస్తి: మయూరుని 'సూర్యశతకమ్'లోని శ్లోకాలను రాళ్లపై చెక్కించిన కీర్తిగౌరవాలు తమిళనాడు రాష్ట్రానికి చెందుతాయి. కాంచీపురంలో 11వ శతాబ్దంలో నిర్మించిన 'కచ్ఛలే(పే)శ్వరస్వామి' గుడిలో ఒక స్తంభంపై 'సూర్యశతక' శ్లోకాలు మయూర విరచితమైనవి ఆరు కన్పిస్తున్నాయి. మొత్తం నూరు శ్లోకాలను చెక్కిస్తే చోళ, చాళుక్యరాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలలో చెరిగిపోయి ఈ ఆరు శ్లోకాలే మిగిలినాయని పురావస్తు శాఖాధికారులు చెప్తున్నారు. ఇంతేకాకుండా శ్రీనాథాది మహాకవులు ఈ మయూర శతకంలోని నచ్చిన శ్లోకాలను అనువదించి తమ కావ్యాల్లో చేర్చుకున్నారు. ఈ 'సూర్యశతక-ప్రేరణతో జగన్నాథ పండితుడు, ఏనుగు లక్ష్మణకవి మున్నగువారు ఆరుగురు సంస్కృతంలో సూర్య శతకాలు రచించారు. మయూరభట్టు 'సూర్యశతకమ్': మయూరభట్టు రచించిన ఈ 'సూర్యశతకమ్' గొప్ప స్తోత్రకావ్యమై శాశ్వత గౌరవకావ్యంగా (%జశ్రీఖ౦౦ఱఎ%గా) కావ్య ప్రపంచంలో తనదైన చోటు సంపాదించుకున్నది. ఇందులో ఆరు విభాగాలున్నాయి. 1.'ప్రభా' (సూర్యకాంతి)లో 43 శ్లోకాలుబీ 2.'అశ్వాలు'లో 6 శ్లోకాలుబీ 3.'అరుణుడు' (సారథి)లో 12 శ్లోకాలుబీ 4.'రథం'లో 11 శ్లోకాలుబీ 5.'సూర్యమండలం'లో 8 శ్లోకాలుబీ 6.'రవి'లో 20 శ్లోకాలు- ఇట్లా ఆరు విభాగాల్లో మొత్తం నూరు శ్లోకాలున్నాయి. 'శ్లోకా లోకస్యభూత్యై.. ' అనే శ్లోకం నూటా ఒక్క శ్లోకంగా కనిపిస్తుంది. కానీ, ఇందులో మయూరభట్టు కవితా ముద్రలేదనీ, ఇది- ప్రక్షిప్త శ్లోకమనీ పండితవర్గాలు తేల్చేసినాయి. కవి మయూరుడు %-% గంభీరమైన నడకతో సాగే స్రగ్ధరావృత్త ఛందస్సును ఎన్నుకొని, ఓజో గుణంతో క్లిష్ట పదగుంఫనతో, దీర్ఘసమాసభూయిష్ఠంగా, ఆవేశవేగంగా నడిచే గౌడీరీతి రచనా పద్ధతిలో 'బమ్భారాతీభకుమోద్భమివ దధతః సాన్ద్రసిందూరేణుం' అంటూ తన 'సూర్యశతకమ్' రచనను ప్రారంభించాడు. 'విస్తీర్ణం వ్యోమదీర్ఘాః' (శ్లో. 17) అనే శ్లోకంలో సూర్యోదయం కాగానే ఆకాశాదుల వైశాల్యం కనబడుతుందని అంటాడు. సూర్యదేవుడు తన దీప్తితో అన్ని ద్వీపాలకు దీపం వంటివాడనీ ఇంకో శ్లోకంలో చెప్తాడు. ఒక శ్లోకంలో ప్రాతః సూర్యకాంతిని చిత్రకారుని కుంచెతో పోలుస్తాడు. 'మీలచ్చక్షుర్విజిహ్మశ్రుతి' (శ్లో.31) అనీ లోకంలో కాలసర్పం కరిచి పడిపోయినవాళ్లను సర్వవైద్యుడు తన వైద్యంతో బాగుచేసి లేపినట్టుగా- నిద్రలో మైమరిచి ఉన్న ప్రాణులను సూర్యతేజస్సు లేపుతుందని చెప్తూ తన సర్వవైద్య స్వభావాన్ని చెప్పకనే చెప్తాడు. ఇంకో శ్లోకంలో సూర్యకాంతి లోకోత్తర సిద్ధాంజనమనీ, అది నేత్ర రోగాదికాన్ని తొలగిస్తుందని ప్రకటిస్తూ తనకు వచ్చిన అంధత్వాన్ని పోగొట్టుకోవడానికే ఈ రచన చేశాడేమోనన్న అనుమానాన్ని కలిగిస్తున్నాడు. 'ప్రాతః శైలాగ్రరంగే (శ్లో.50) అనే శ్లోకంలో ఉదయాచలాగ్రమనే నాటకరంగంపై సూర్యసారథి అరుణుడిని- నాటక ప్రారంభంలో కనిపించి దిన నాటకాన్ని పరిచయం చేసే సూత్రధారుడితో పోలుస్తాడు. మరో శ్లోకంలో సూర్యరథాన్ని %-% సముద్ర మథన మందర పర్వతంతో పోలుస్తూ విష్ణువుకు లక్ష్మీదేవిని ఇచ్చినట్టుగా %-% లోకులకు మరో లక్ష్మిని (సంపదను) ఇచ్చుగాక %-% అని కోరుతాడు. ఇక 'దేవః కిం బంధవః స్యాత్ప్రియ సుహృద..' (శ్లో.100) సూర్యదేవుడు జగత్తులను బంధువా? ప్రియమిత్రుడా? మార్గనిర్దేశక ఆచార్యుడా? మహాప్రభువా? కాపాడే రక్షయా? నేత్రమా? దీపమా? గురువా? తండ్రియా? జీవితమా? బీజ కారణమా? తేజో శక్తియా?

# మళ్లీ సీఎం నీతీశ్ కుమారేనా ప్రమాణస్వీకారం డేట్ ఫిక్స్ అయిందా

## పట్నాలోని గాంధీ మైదాన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు



బిహార్‌లో అఖండ విజయం సాధించిన ఎన్?డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమయింది. నవంబర్ 19, 20 తేదీల్లో పట్నాలోని గాంధీ మైదాన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ఎన్?డీఏ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ పాలిత ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. రేపు సీఎం నీతీశ్‌కుమార్ అధ్యక్షతన జరిగే మంత్రివర్గ సమావేశం 17వ అసెంబ్లీ రద్దును ఆమోదించనుంది. తర్వాత నీతీశ్ గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పిస్తారు.ఈ దఫా కూడా నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని బిహార్ రాజకీయాల్లో చర్చ నడుస్తోంది. సీఎం పీఠం తమకే కావాలని ముందు బీజేపీ పట్టుబట్టినట్లు కనిపించినప్పటికీ నీతీశ్‌కే మరోసారి పగ్గాలు అప్పగించనున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. జేడీయూ నుంచి 14, బీజేపీ నుంచి 15, ఎల్?జేపీ నుంచి ముగ్గురు మంత్రులు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ కీలకపార్టీలైన బీజేపీ 89, జేడీయూ 85, ఎల్జేపీ 19 స్థానాల్లో గెలుపొందాయి.మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం!బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం ఆదివారం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు సమర్పించనుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ తర్వాత కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నాయి. అయితే ప్రమాణస్వీకారానికి 19 లేదా 20 తేదీల్లో ఏది నిర్ణయిస్తారనే విషయం ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపాయి. మరోవైపు సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు ప్రారంభమవుతాయి.కొత్త ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పు కోసం కేంద్రమంత్రి అమిత్‌షాతో కూటమి నేతలు శనివారం సమావేశమైనట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో బీజేపీకి సింహభాగం వాటా దక్కే అవకాశం ఉన్నట్లు కూటమి వర్గాలు పేర్కొన్నాయి. తర్వాతి స్థానంలో జేడీయూ ఇతర పార్టీలు ఉన్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్)కి మూడు మంత్రి పదవులు ఇవ్వనున్నట్లు సమాచారం.విజయం సాధించడంతో పెద్దఎత్తున వేడుకలుఇదిలా ఉండగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ కూటమి కనీవినీ ఎరుగని రీతిలో భారీ విజయం సాధించింది. ఏకంగా 200కుపైగా స్థానాలను కైవసం చేసుకుని డబుల్ సెంచరీ సాధించింది. మొత్తం 243 స్థానాలకు గానూ 202 స్థానాల్లో గెలిచింది. గెలుపు ప్రభంజనంతో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటుకు మరోసారి సిద్ధమైంది. ఎన్?డీఏ కూటమిలోని బీజేపీ (89), జేడీయూ (85), ఎల్‌జేపీ (ఆర్‌వీ) (19), హెచ్ఏఎం(5), ఆర్ఎల్ఎం (4) సీట్లలో విజయం సాధించాయి. ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌధరీ, విజయ్ కుమార్ సిన్హాతో పాటు జానపద గాయనీ మైథిలీ ఠాకూర్, శ్రేయసి సింగ్, ప్రేమ్ కుమార్, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ తదితర కీలక నేతలు గెలుపొందారు.మరోవైపు ఎన్?డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా పెద్దఎత్తున వేడుకలు నిర్వహించారు. మిఠాయిలు పంచుతూ, బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. దిల్లీలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. బిహార్ ప్రజలు ఎన్?డీఏకు అఖండ విజయం కట్టబెట్టారని తెలిపారు

# దిల్లీ పేలుడు ఘటన- మరో వైద్యురాలు అరెస్ట్?- 10 రోజులు అక్కడే ఉన్న ఉమం

## వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్న పోలీసులు



దేశ రాజధాని దిల్లీ జరిగిన పేలుడు ఘటన భారతావనిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటనలో ఎంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి ఘోరానికి పాల్పడిన ఉన్మాదులను బయటకు లాగాలని దర్యాప్తు బృందాలు కంకణం కట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. ఆమె హరియాణా వాసిగా గుర్తించారు. అయితే ఇటీవల అరెస్టు అయిన నిషేధిత జైషే మహ్మద్?, అన్సార్? గజ్?వత్? ఉల్ హింద్? ఉగ్ర సంస్థలతో సంబంధమున్న ముగ్గురు వైద్యుల్లో ఒకరైన అదీల్? అహ్మద్?తో ఆమెకు పరిచయం ఉన్నట్లు తెలిపారు.అనంత్?నాగ్?లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయంపై మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్? ఫోన్?, సిమ్? కార్డును ఫోరెన్సిక్? బృందాలు పరిశీలిస్తున్నాయని తెలిపారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టామన్నారు. మరోవైపు దిల్లీలో ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన బాంబర్ డాక్టర్ ఉమర్ హరియాణాలోని నూహ్‌లో కొన్ని రోజులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పేలుడుకు 10 రోజుల ముందే అక్కడి హిదాయత్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకున్నాడని, ఈ ఘటనకు ముందు వరకు ఆ ఇంట్లోనే ఉన్నాడని తెలిపారు.నవంబర్ 10వ తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో అతడు తన ఐ-20 కారులో పేలుడు పదార్థాలను తీసుకొని బయల్దేరాడని చెప్పారు. వాస్తవానికి అతడు ఫిరోజ్‌పుర్‌లోని ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేయడానికి యత్నించాడని, అది సాధ్యం కాకపోవడంతో చివరికి నూహ్‌కు వచ్చి ఓ ఇల్లు అద్దెకు తీసుకొని ఉన్నట్లు దర్యాప్తు బృందాలు చెబుతున్నాయి. ఆ ఇంట్లో అతడు ఉంటున్నట్లు చుట్టుపక్కలవారికి కూడా తెలియదని పేర్కొన్నారు. ఆ జిల్లాలో ఇంటెలిజెన్స్ వర్గాలకు ఎటువంటి అనుమానం రాలేదని, స్థానికంగా ఉన్న ఓ అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌కు అమర్చిన సీసీ కెమెరాల్లో ఉమర్ కారు ఆ కాలనీలోకి ప్రవేశిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.అసలేం జరిగింది?దిల్లీలో ఎర్రకోటకు అతి సమీపంలో కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు గుర్తించారు. అనంతరం అతడితో సంబంధమున్న ఐదుగురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్రసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. దీంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర డాక్టర్లపై కూడా నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదే కళాశాలలో చదివిన మరో ఇద్దరిని శనివారం ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# కూలిన క్వారీ- శిథిలాల కింద చిక్కుకుపోయిన కార్మికులు

## యూపీలో ఘోర ప్రమాదం- శిథిలాల కింద పదుల సంఖ్యలో కార్మికులు



ఉత్తర్‌ప్రదేశ్‌లోని సోన్‌భద్ర జిల్లాలో సోన్‌భద్ర జిల్లాలో పెను ప్రమాదం సంభవించింది. ఓబ్రా ప్రాంతంలోని బిల్లీ మార్కుండి మైనింగ్ ఏరియాలో శనివారం రాత్రి క్వారీలో ఒక భాగం కూలిపోయి కుప్పకూలింది. దీంతో పదుల సంఖ్యలో కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఎంతమంది కార్మికులు చిక్కుకున్నారనే స్పష్టమైన సమాచారం ఇంకా తెలియలేదు.వెంటనే అప్రమత్తమైన అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్నవారిని బయటకు తెచ్చేందుకు ఎస్‌డీఆర్ఎఫ్ (రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం) బృందం వెంటనే రంగంలోకి దిగింది. అదనపు సహాయం కోసం వారణాసి నుంచి ఎన్‌డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) బృందం కూడా చేరుకుంది. ప్రస్తుతం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సంయుక్తంగా శ్రమిస్తున్నాయి.సంఘటనా స్థలానికి మంత్రి, కలెక్టర్‌క్వారీలోని ఒక గోడ కూలడం వల్లే కార్మికులు చిక్కుకుపోయారని అధికారులు వెల్లడించారు. అందులో కొంతమంది శిథిలాల కింద సమాధి అయ్యారని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ (డీఎం), ఎస్పీతో పాటు స్థానిక మంత్రి సంజీవ్ గోండ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద 12 మంది వరకు శిథిలాల కింద చిక్కుకొని ఉండొచ్చని మంత్రి యూపీ మంత్రి సంజీవ్ కుమార్ గోండ్ అన్నారు. బాధితులకు అండగా ఉంటామన్న ఆయన ప్రభుత్వం తరఫున పరిహారం అందిస్తామన్నారు. ఈ ప్రమాదానికి గల బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు."జనజాతి గౌరవ దివస్ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన ఉంది. దీంతో ఈ ప్రాంతంలో మైనింగ్‌ను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాలను పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రెస్క్యూ ఆపరేషన్ పూర్తి కావడానికి ఒకటి-రెండు రోజులు పట్టే అవకాశం ఉంది." - యూపీ మంత్రి సంజీవ్ గోండ్ఈ గని 500 మీటర్లకు పైగా లోతుగా ఉండటం, రాత్రి చీకటి కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. పోక్లెన్ యంత్రాలు, జనరేటర్లు తెప్పించి రాత్రి రెస్క్యూ ఆపరేషన్‌ను వేగవంతం చేశారు. రోజువారీ మాదిరిగానే శనివారం సాయంత్రం కూడా కార్మికులు తమ పనిలో నిమగ్నమై ఉండగా, అకస్మాత్తుగా గోడ కూలిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. కార్మికులు అప్రమత్తమయ్యే లోపే పెద్ద పెద్ద బండరాళ్లు వారిపై పడినట్లు వెల్లడించారు.కలెక్టర్ ఏం అన్నారంటే!సోన్‌భద్ర జిల్లా కలెక్టర్ (డీఎం) బద్రీనాథ్ సింగ్ మాట్లాడుతూ, శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను బయటకు తీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎంత మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు అనేదానిపై ఇప్పటికీ స్పష్టత లేదని, ఇంకా ఎవరి మరణం గురించి అధికారిక సమాచారం రాలేదని డీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయని వెల్లడించారు.

# మహిళల ఖాతాల్లోకి రూ.14వేల కోట్ల- ప్రపంచ బ్యాంకు నిధులేనన్న పీకే- తోసిపుచ్చిన చిరాగ్

## బిహార్ ఎన్నికల కోసం వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ దుర్వినియోగం మహిళల ఖాతాల్లో వేసిన రూ.14వేల కోట్లు ఆ నిధులే జన్ సురాజ్ అగ్రనేతలు ప్రశాంత్ కిశోర్, పవన్ వర్మ సంచలన ఆరోపణలు



కేంద్ర ప్రభుత్వంపై జన్ సురాజ్ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి రూ.14వేల కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులను కేంద్ర సర్కారు దారి మళ్లించిందని ఆరోపించింది. ఈ వివరాలను జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్, పార్టీ అధికార ప్రతినిధి పవన్ వర్మ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడానికి సరిగ్గా గంట ముందు రూ.14వేల కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులను 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'కు మళ్లించారన్నారు. దీంతో 1.25 కోట్ల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలు చొప్పున జమ అయ్యాయని వారు తెలిపారు. వేరొక ప్రాజెక్టు కోసం భారత్‌కు ప్రపంచ బ్యాంకు మంజూరుచేసిన రూ.21వేల కోట్ల నుంచే రూ.14వేల కోట్లను తీసుకున్నారని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణ నిజం కావచ్చు, కాకపోవచ్చన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి బిహార్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే వరకు నీతీశ్ ప్రభుత్వం ఓట్లను కొనడానికి రూ.40 వేల కోట్లు ఖర్చు చేసిందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ఈ చర్యల ద్వారా ఎన్డీయే నేతలు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు స్పష్టంగా తెలుస్తోందని, దీనిపై ఎన్నికల సంఘం సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.1.25 కోట్ల మందికి డబ్బులు, 2.75 కోట్ల మందిపై ఎఫెక్ట్‌బిహార్‌లో మొత్తం 4 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వ్యూహాత్మకంగానే 1.25 కోట్ల మంది ఖాతాల్లో రూ.14వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం జమచేసిందని పవన్ వర్మ పేర్కొన్నారు. ఈ పంపిణీ జరిగాక, రాష్ట్రంలో మళ్లీ ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడకుంటే మిగతా 2.75 కోట్ల మంది మహిళలకు రూ.10వేలు చొప్పున డబ్బులు అందవనే వదంతులు వ్యాపింపజేశారన్నారు. దీంతో ఆ 2.75 కోట్ల మంది మహిళలు ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా ఓట్లు వేశారని ఆయన చెప్పారు. మళ్లీ గెలిస్తే మహిళలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని విడతల వారీగా రూ.2 లక్షలకు పెంచుతామని సీఎం నీతీశ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ విధంగా ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసేందుకు ప్రపంచ బ్యాంకు నిధులను ఎన్‌డీఏ కూటమి సర్కారు వాడుకుందని పవన్ వర్మ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ ఓటమికి ఇదొక ప్రధాన కారణమన్నారు. ఒక కొత్త రాజకీయపార్టీగా తాము భారీ అంచనాలతో ఎన్నికల్లో పోటీచేశామని, కానీ తమ సందేశం, స్పందన సరిగ్గానే ఉన్నాయని తెలిపారు.ఆరోపణలు అవాస్తవమని తేలితే క్షమాపణ కోరుతా"నా ఆరోపణలు ఒకవేళ అవాస్తవమని తేలితే, క్షమాపణ కోరుతాను. ఒకవేళ నేను చెబుతున్నది నిజమే అయి ఉంటే, ప్రపంచ బ్యాంకు నిధులతో ఎన్నికల ఫలితాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రభావితం చేయడం నైతిక చర్య అవుతుందా? ఈ విషయంలో లీగల్‌గా ఏమీ చేయలేకపోవచ్చు. ఈ విధంగా నిధులను దారిమళ్లించడం, ఎన్నికల తర్వాత వివరణలను విడుదల చేయడం కేంద్ర సర్కారుకు అలవాటుగా మారిపోయింది. త్వరలో బంగాల్, తమిళనాడు సహా పలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో అన్ని పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్నాయి. దీంతో ఇతర పార్టీలు సైతం వాటిని ఫాలో కావాల్సి వస్తోంది" అని పవన్ వర్మ పేర్కొన్నారు.ఉచితాలు వద్దన్న ప్రధాని మోదీయే ఇలా చేస్తే ఎలా?"బిహార్ ప్రభుత్వంపై రూ.4.06 లక్షల కోట్ల అప్పు ఉంది. రాష్ట్ర సర్కారు రోజుకు రూ.63 కోట్లు చొప్పున వడ్డీని చెల్లిస్తోంది. ప్రస్తుతం బిహార్ ఖజానా ఖాళీగా ఉంది. మేం చెబుతున్న ఈ సమాచారం కూడా తప్పు కావచ్చు. ఉచిత హామీలు వద్దని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఊదరగొట్టారు. చివరకు బిహార్ ఎన్నికల్లో గెలిచేందుకు ఉచితహామీనే నమ్ముకున్నారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంకు నిధులను వాడేశారు" అని పవన్ వర్మ చెప్పారు.మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తామనడం బెడిసికొట్టింది"బిహార్ ఎన్నికల్లో గెలిస్తే మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తామని ప్రశాంత్ కిశోర్ ప్రకటించడం మైనస్ పాయింట్‌గా మారింది. ఈ హామీని మహిళలు నెగెటివ్‌గా తీసుకున్నారు. ఇప్పుడు మద్యపాన నిషేధం వల్ల బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ రేట్లకు జనం మద్యం కొంటున్నారు. దీనివల్ల ఇంటి బడ్జెట్ తగ్గిపోతోంది. ఈ విషయాన్ని రాష్ట్ర మహిళలు పట్టించుకోలేదు. మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తే, మద్యం ధరలు తగ్గుతాయి. తక్కువ రేటుకే మద్యం కొనే పరిస్థితి వస్తే, ఇంటి బడ్జెట్‌లో కోత పడదని మహిళలు తెలుసుకోవాలి. మద్యపాన నిషేధ చట్టాన్ని అతిక్రమించారనే ఆరోపణలతో 2 లక్షల మందికిపైగా జైలుపాలయ్యారు. వారిలో ఎక్కువ మంది నిరుపేద దళితులే. కనీసం బెయిలు తెచ్చుకునే డబ్బులు కూడా వాళ్ల దగ్గర లేవు" అని పవన్ వర్మ తెలిపారు.తర్వాతి దశల్లో మహిళలకు రూ.2 లక్షల సాయంబిహార్ ఎన్నికలకు ముందు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పేరుతో నీతీశ్ సర్కారు అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున లక్షలాది మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించడం కోసం ఈ నగదు అందించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తర్వాత వివిధ దశల్లో ఈ ఆర్థిక సహాయాన్ని రూ.2 లక్షల వరకు పెంచుతామన్నారు. స్వయం ఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని బిహార్ ప్రభుత్వం వెల్లడించింది.అవన్నీ ఆధారం లేని ఆరోపణలు: కేంద్ర మంత్రి చిరాగ్

జన్ సురాజ్ పార్టీ నేతల ఆరోపణలను కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ అధినేత చిరాగ్ పాశ్వాన్ ఖండించారు. ప్రపంచ బ్యాంకు నిధులను దారి మళ్లించి, బిహార్ మహిళలకు రూ.10వేలు చొప్పున పంపిణీ చేశారు అనేది నిరాధార ఆరోపణ అని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలుంటే బయటపెట్టాలని జన్ సురాజ్ నేతలకు చిరాగ్ సూచించారు. తగిన ఆధారాలను అందిస్తే కేంద్ర ప్రభుత్వం తప్పకుండా స్పందిస్తుందన్నారు. ఎక్కడి నుంచి లభించిన సమాచారం ఆధారంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వారిని చిరాగ్ ప్రశ్నించారు. ఒట్టి మాటలను కట్టిపెట్టి, ఆధారాలతో మాట్లాడటం నేర్చుకోవాలని జన్ సురాజ్ నేతలకు హితవు పలికారు.

# బిహార్‌లో కాంగ్రెస్ 'హస్త'వ్యస్తం- ఇండియా కూటమి ఉనికికి గండం- మిత్రపక్షాలు దూరమైపోతాయా

## బిహార్ ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమిలో డేంజర్ బెల్స్- కూటమి సారథి కాంగ్రెస్ చతికిల- ఎన్నికల్లో క్రమంగా పడిపోతున్న గ్రాఫ్- హస్తం పార్టీకి మిత్రపక్షాలు దూరమయ్యే ముప్పు



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ పార్టీ కాంగ్రెస్ ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. మిత్రపక్షం ఆర్‌జేడీతో గట్టి బేరసారాల తర్వాత 61 స్థానాల్లో అభ్యర్థులను నిలిపిన హస్తం పార్టీ 10 శాతంలోపే స్ట్రైక్ రేట్‌ను నమోదు చేసింది. ఈసారి 6 సీట్లకే కాంగ్రెస్ పరిమితమైంది. ఈ ఫలితం బిహార్‌తో పాటు జాతీయస్థాయిలో విపక్ష 'ఇండియా' కూటమి ఉనికికి సవాల్ విసిరేలా ఉందని రాజకీయ పండితులు అంటున్నారు. కాంగ్రెస్ వరుస ఓటములను చూసి, ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు పునరాలోచనలో పడుతున్నాయని చెబుతున్నారు. డీఎంకే, ఆర్‌జేడీ, వామపక్షాలు సహా పలు పార్టీలు ఒంటరిగా ముందుకుసాగే ఆలోచనలు మొదలుపెట్టాయని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ ఈ దిశగా రాజకీయ సమీకరణాలు మారితే ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.ఆర్‌జేడీ ఇక మారిపోతుందా?గత పదేళ్లలో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ బాగా బలహీనపడింది. 2015 ఎన్నికల్లో 27 సీట్లను సాధించిన కాంగ్రెస్, 2020 ఎన్నికల్లో 19 సీట్లకు పరిమితమైంది. ఈసారి మరీ దారుణంగా 6 సీట్లతో సరిపెట్టుకుంది. రాష్ట్రంలోని విపక్ష మహాగఠ్?బంధన్? (ఇండియా) కూటమిలో ఒక్క ఆర్‌జేడీ మాత్రమే అత్యధికంగా 25 సీట్లు గెలిచింది. దీంతో ఈసారి బిహార్ అసెంబ్లీలో విపక్ష కూటమి బలమైన వాణిని వినిపించే ఛాన్స్ లేకుండాపోయింది. రాష్ట్రంలో క్రమంగా బలహీనపడుతున్న కాంగ్రెస్‌కు, ఈసారి అయిష్టంగానే 61 సీట్లను ఆర్‌జేడీ ఇచ్చింది. వాటిలో కనీసం 25 శాతం సీట్లను కూడా హస్తం పార్టీ గెలవలేకపోయింది. ఇకపై రాజకీయ వ్యూహరచనలో ఈ అంశాన్ని ఆర్‌జేడీ తప్పకుండా పరిగణనలోకి తీసుకునే అవకాశాలు ఉంటాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్‌కు మరీ ఎక్కువ సీట్లను ఇచ్చేందుకు లాలూ పార్టీ ఇకపై సాహసించకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు.తమిళనాడు సీఎంస్టాలిన్‌ప్రధాని మోదీఈసారి బిహార్ ఎన్నికల తొలి విడత పోలింగ్ తేదీ(నవంబరు 6)కి వారం ముందు రాష్ట్రంలో ఛట్ పూజలు జరిగాయి. ఈ పూజల్లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి బిహారీ వలస కార్మికులు స్వరాష్ట్రానికి చేరుకున్నారు. సరిగ్గా ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఇండియా కూటమి లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక విమర్శలు చేశారు. తమిళనాడులోని బిహారీ వలస కార్మికులను డీఎంకే పార్టీ నాయకులు వేధిస్తున్నారని విమర్శించారు. డీఎంకే అధినేత, తమిళనాడు సీఎం స్టాలిన్‌తో కలిసి ఆర్‌జేడీ అగ్ర నేతలు ఎన్నికల ప్రచారం చేయడాన్ని ప్రధాని మోదీ తప్పుపట్టారు. అయితే ఈ వ్యాఖ్యలకు తమిళనాడు సీఎం స్టాలిన్ బలంగా కౌంటర్ ఇచ్చారు. తమిళనాడు పర్యటనకు వచ్చినప్పుడు ఇలాంటి ద్వేషపూరిత వ్యాఖ్యనే మోదీ చేయగలరా అని ఆయన ప్రశ్నను సంధించారు. బిహారీలకు వ్యతిరేకంగా ఒక్కమాటను కూడా స్టాలిన్ మాట్లాడలేదు. తమిళంలో బోర్డు టాపర్‌గా నిలిచిన బిహారీ వలస కార్మికుడి కుమార్తె ఇంటర్వ్యూను డీఎంకే అనుకూల మీడియా సంస్థ ఒకటి ఆ వెంటనే ప్రచురించింది. బిహారీలను స్వాగతించే రాష్ట్రంగా తమిళనాడును ఆ కథనంలో కొనియాడారు.హిందీభాష వినియోగాన్ని నిషేధించే చట్టం?ఇక ఇదే సమయంలో హోర్డింగ్‌లు, మాస్ మీడియా ప్రచారాల్లో హిందీభాష వినియోగాన్ని నిషేధించే చట్టాన్ని తీసుకురావాలనే ప్రతిపాదనను తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తోందనే ప్రచారం మొదలైంది. ఇది బిహార్ ఎన్నికల సమయం అయినందున, ఆ ఆలోచనను విరమించుకోవాలని డీఎంకేకు కాంగ్రెస్ పెద్దలు సూచించినట్లు చెబుతున్నారు. ఈ సూచన తర్వాత డీఎంకే అనుకూల ఫ్యాక్ట్ చెక్ మీడియా యూనిట్ ఓ కథనాన్ని ప్రచురించింది. హోర్డింగ్‌లు, మాస్ మీడియా ప్రచారాల్లో హిందీభాషపై బ్యాన్ విధిస్తారనే ఊహాగానాలన్నీ వదంతులే అని స్పష్టం చేసింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం ఏమీ చేయదని, వలసదారులను ఇబ్బంది పెట్టేది లేదంటూ ఆ వెంటనే డీఎంకే అధికార ప్రతినిధి, మాజీ రాజ్యసభ ఎంపీ టీకేఎస్ ఇలంగోవన్ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ఒత్తిడితో తమిళనాడు సర్కారు ఇలా నిర్ణయాలను మార్చుకోవడంపై డీఎంకే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని అంటున్నారు.డీఎంకే నో చెబితే తమిళనాడులో సీన్ మారిపోద్ది!తమిళనాడులో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. బిహార్ ఎన్నికల్లో చతికిలపడిన కాంగ్రెస్‌తో పొత్తుకు ఒకవేళ డీఎంకే నో చెబితే, ఆ రాష్ట్రంలో పొలిటికల్ సీన్ మారిపోయే అవకాశం ఉంది. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో పోటీచేసే అవకాశాలు డీఎంకే నేతలకు, ఇతర మిత్రపక్షాల నేతలకు లభిస్తాయి. తమిళనాడులోని ప్రాంతీయ పార్టీల నేతలంతా కోరుకుంటున్నది ఇదేనని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. 1960వ దశకానికి ముందు దాకా తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ హవాయే వీచింది. అయితే ఆ తర్వాత డీఎంకే, అన్నా డీఎంకే లాంటి ప్రాంతీయ పార్టీలు బాగా బలోపేతం అయ్యాయి. నాటి నుంచి డీఎంకేతో స్నేహం చేయడం తప్ప, కాంగ్రెస్‌కు మరో మార్గం లేకుండాపోయింది. ప్రస్తుతానికి జాతీయస్థాయి రాజకీయ సమీకరణాల కోసం, ద్రవిడ వాదానికి అనుకూలంగా ఉండే జాతీయ విధానాల కోసం కాంగ్రెస్‌తో డీఎంకే ఫ్రెండ్‌షిప్ చేస్తోంది.కేరళ, బంగాల్‌లో ఎవరి దారి వారిదే!2026 సంవత్సరంలో కేరళ, అసోం, బంగాల్, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలలోనూ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ చివరిసారిగా 2016లో పుదుచ్చేరిలో అధికారంలోకి వచ్చింది. 2021లో అక్కడ హస్తం పార్టీ మెజారిటీని కోల్పోయింది. దీంతో రాష్ట్రపతి పాలన విధించారు. 2016లో అసోం రాష్ట్రాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. అక్కడ బీజేపీ అధికారంలోకి వచ్చింది. కేరళలోనూ 2016లోనే కాంగ్రెస్ అధికార పీఠాన్ని కోల్పోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష కూటమే అధికారంలోకి వచ్చింది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేసింది. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు సీపీఎం, సీపీఐలతో తలపడింది. తాజాగా వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో ప్రియాంకా గాంధీతో సీపీఐ అభ్యర్థి పోటీపడ్డారు. అక్కడ విపక్ష పార్టీలకు అధికార దాహమే తప్ప, ఐక్యతాభావన లేదు. ఇక ఇదే సమయంలో ప్రతి రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ఐక్యంగా ముందుకుసాగుతోంది. బంగాల్‌లోనూ పలు ఎన్నికల్లో వామపక్షాలతో కాంగ్రెస్ తలపడింది.మిత్రులను ఏకం చేయాల్సింది కాంగ్రెసేప్రస్తుతం విపక్ష ఇండియా కూటమికి సారథిగా కాంగ్రెస్ పార్టీ ఉంది. అందుకే కూటమిలోని మిత్రపక్షాలను ఏకతాటిపైకి తేవాల్సిన బాధ్యత కూడా దాని భుజస్కంధాలపైనే ఉంది. ప్రత్యేకించి కేరళ, బంగాల్ రాష్ట్రాల్లో మిత్రపక్షాలు చీలిపోకుండా జాగ్రత్తపడాలి. తద్వారా ఆయా రాష్ట్రాల్లో 2026లో జరగబోయే ఎన్నికల్లో ఓట్ల బదిలీ సమర్థంగా జరిగేలా చూసుకోవచ్చు. అసోం, తమిళనాడు రాష్ట్రాలలోనూ ఐక్యంగా ముందుకు సాగడంపై ఇండియా కూటమి ఫోకస్ పెట్టాలి.

# కొత్త ఎమ్మెల్యేల చిట్టా సగానికిపైగా ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు- 90 శాతం మంది కోటీశ్వరులు

## బిహార్ కొత్త ఎమ్మెల్యేలలో సగానికిపైగా నేరచరితులే - ఆరుగురిపై హత్య కేసులు

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 243 మంది ఎమ్మెల్యేలపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), బిహార్ ఎలక్షన్ వాచ్ సంచలన నివేదికను విడుదల చేశాయి. దీని ప్రకారం కొత్త ఎమ్మెల్యేల్లో సగం మందికిపైగా (130 మంది) క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఆరుగురిపై హత్య కేసులు ఉన్నాయి. ఈసారి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 218 మంది (90 శాతం) కోటీశ్వరులే. ఆయా ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు. ఈ ఆసక్తికర వివరాల కోసం కథనాన్ని చదివేయండి.2020 ఎమ్మెల్యేలు 2025 ఎమ్మెల్యేలుకొత్త ఎమ్మెల్యేల నేర చరిత్ర, ఆస్తిపాస్తుల చిట్టాలతో 'ఏడీఆర్ - బిహార్ ఎలక్షన్ వాచ్' సంయుక్త నివేదికను విడుదల చేశాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికైన ఎమ్మెల్యేల నేపథ్యాలతో, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల నేపథ్యాలను ఈ నివేదిక తులనాత్మకంగా విశ్లేషించింది. తద్వారా ఆసక్తికరమైన, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి.నేరచరితుల సంఖ్య 15 శాతం డౌన్ : 2020లో బిహార్‌లో ఎన్నికైన ఎమ్మెల్యేలలో 163 మంది (68 శాతం) నేర చరితులు. ఈసారి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 130 మంది (53 శాతం) నేర చరితులు. 2020 నాటితో పోలిస్తే, ఈసారి నేరచరిత్ర కలిగిన ఎమ్మెల్యేల సంఖ్య 15 శాతం తగ్గింది. తీవ్ర క్రిమినల్ కేసులున్న ఎమ్మెల్యేలు: కొత్త ఎమ్మెల్యేలలో 102 మంది (42 శాతం)పై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2020 ఎన్నికల్లో ఈ తరహా కేసులు కలిగిన 51 శాతం మంది ఎన్నికయ్యారు. అంటే ఈ కేటగిరీలోనూ నేరచరితుల సంఖ్య తగ్గింది.హత్య కేసులు : 6 మంది కొత్త ఎమ్మెల్యేలపై హత్య కేసులు ఉన్నాయి.హత్యాయత్నం కేసులు: 19 మంది కొత్త ఎమ్మెల్యేలపై హత్యాయత్నం కేసులు ఉన్నాయి.ఎమ్మెల్యేలలో 90 శాతం మంది కోటీశ్వరులేఈసారి బిహార్‌లో ఎన్నికైన ఎమ్మెల్యేలలో 90 శాతం మంది కోటీశ్వరులే ఉండటం విశేషం. మొత్తం 243 మందిలో 218 మందికిపైగా రూ.కోట్లు విలువైన ఆస్తులను కలిగి ఉన్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారిలో 194 మందే (81 శాతం)




కోటీశ్వరులు. ఈ గణాంకాలు ఎన్నికల రాజకీయాల్లో పెరుగుతున్న ఆర్థిక ప్రభావానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. గెలిచిన అభ్యర్థుల సగటు ఆస్తులు కూడా ఆశ్చర్యకర స్థాయిలో ఉన్నాయి. ప్రతి ఎమ్మెల్యేకు సగటున రూ.9.02 కోట్ల ఆస్తులు ఉండటం గమనార్హం. బిహార్ రాజకీయాల్లో ఆర్థికంగా బలమైన అభ్యర్థుల ఆధిపత్యం పెరిగిన తీరుకు ఈ గణాంకాలు అద్దంపడుతున్నాయి. 2010 అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్ర ఎమ్మెల్యేలలో కేవలం 45 మందే కోటీశ్వరులు.

# తిప్పేసిన జడేజా, కుల్దీప్- డే 2 కంప్లీట్

తొలి టెస్టులో ముగిసిన రెండో రోజు

ఆట- తిప్పేసిన భారత స్పిన్నర్లు



కోల్?కతా టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్?లో 93/7 స్కోరుతో ఉంది. దీంతో ప్రస్తుతం 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో కోర్బిన్ బాష్ (1లి), టెంబా బావుమా (29లి) ఉన్నారు. భారత్ బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లతో విజృంభించాడు. కుల్దీప్ యాదవ్ 2, అక్షర్ పటేల్ 1 వికెట్ పడగొట్టారు.బౌలింగ్?లోఈ టెస్టులో భారత్ బ్యాటింగ్?లో విఫలమైనా, బౌలింగ్?లో అదరగొడుతోంది. రెండో రోజుకే పిచ్ మారిపోయింది. తొలి ఇన్నింగ్స్?లో పేసర్లకు సహకరించగా, రెండో ఇన్నింగ్స్?కు వచ్చేసరికి స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. దీంతో 30 పరుగుల వెనుకంజలో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా చకచకా వికెట్లు కోల్పోయింది. ర్యాన్ రికెల్టన్ (11), ఐడెన్ మార్?క్రమ్ (4), వియాన్ ముల్డార్ (11), టోని (2), ట్రిస్టన్ స్టబ్స్ (5), వెరీన్ (9), మార్కో యాన్సెన్ (13) విఫలమమయ్యారు.ఒక్క రోజే 16 వికెట్లుఈ టెస్టులో రెండో రోజే ఇరుజట్లలో కలిపి 16 వికెట్లు నేలకూలాయి. భారత్ ఓవర్?నైట్ స్కోర్ 37- 1 తో బ్యాటింగ్ ప్రారంభించగా మిగిలిన తొమ్మిది వికెట్లను రెండో సెషన్?లోనే కోల్పోయింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన సౌతాఫ్రికా వికెట్లు కూడా టపటపా పడ్డాయి. రెండో రోజు ముగిసేసరికి సఫారీ జట్టు రెండో ఇన్నింగ్స్?లోనూ 7 కీలక వికెట్లు కోల్పోయింది. అలా భారత్ 9, సౌతాఫ్రికా 7 కలిపి ఇవాళ ఒక్క రోజే 16 వికెట్లు నేలకూలాయి.తొలి ఇన్నింగ్స్?లో ఇలా!ఓవర్నైట్ స్కోర్ 37- 1తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 189 పరుగులకు ఆలౌటైంది. దీంతో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. భారత బ్యాటర్లలో ? కేఎల్ రాహుల్ (39 పరుగులు) టాప్‌స్కోరర్. వాషింగ్టన్ సుందర్ (29 పరుగులు), రిషభ్ పంత్ (27 పరుగులు), రవీంద్ర జడేజా (27) పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. గిల్ మెడ కండరాల గాయం వల్ల (4) రిటైర్డ్ ఓట్?గా క్రీజును వదిలాడు. మిగతా బ్యాటర్లు కూడా విఫలం అవ్వడంతో భారత్? భారీ స్కోర్ చేసే అవకాశం కోల్పోయింది. సౌతాఫ్రికాక బౌలర్లలో హార్మర్ 4, యాన్సెన్ 3, మహారాజ్, కార్బిన్ బాష్ చెరో 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రికా 159 రన్స్?కు కుప్పకూలింది.

# 2026: సీఎస్కే కెప్టెన్ ఎవరంటే

ట్రేడ్ డీల్ ద్వారా సీఎస్కే జట్టు జడేజాను వదులుకొని సంజూ శాంసన్‌ను తీసుకున్న విషయం తెలిసిందే. చెన్నై జట్టు తదుపరి కెప్టెన్ సంజూనే అని వస్తున్న వార్తలపై సీఎస్కే క్లారిటీ ఇచ్చింది.




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026.. సీజన్ మొదలుకాక ముందే హడావిడి మొదలైంది. నేటితో(శనివారం) ఆటగాళ్ల రిటెన్షన్ గడువు ముగియనుంది. ఇప్పటికే పలు ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల లిస్టను ప్రకటించాయి. దీంట్లో ముఖ్యంగా సీఎస్కే స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను వదులుకోవడంపై తీవ్ర చర్చ నడుస్తుంది. జడేజాతో పాటు సామ్ కరన్‌ను వదలి సంజూ శాంసన్‌తో ట్రేడ్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు అందరి మదిలో ఒకటే ప్రశ్న.. సీఎస్కే తదుపరి కెప్టెన్ ఎవరు? ఛానల్ ఫాలో అవ్వండిరుతురాజ్? సంజూ?చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో 11 మంది ప్లేయర్స్‌ను రిలీజ్ చేసింది. రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన సంజూ శాంసన్(%ఖుఅయబ ఖుఎంశీఅ%)ను రూ.18కోట్లకు ట్రేడ్ చేసింది. ఈ నేపథ్యంలో సీఎస్కే కెప్టెన్సీ కూడా సంజూకే ఇస్తారన్న ప్రచారమూ జోరుగా సాగింది. గత సీజన్‌లో గాయం బారిన పడి రుతురాజ్ గైక్వాడటోర్నీ మధ్యలోనే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అతడు లేకపోవడంతో కెప్టెన్సీ బాధ్యతను ధోనీ తీసుకోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో సంజూనే కెప్టెన్ అనే వార్తలకు బలం చేకూరింది.కెప్టెన్ రుతురాజ్..రిటెన్షన్స్ హడావిడి నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఈ వార్తలపై ఓ క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలన్నింటినీ కొట్టిపారేస్తూ రుతురాజ్ గైక్వాడే సీఎసే కెప్టెన్ అని చెన్నై సూపర్ కింగ్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. దీంతో సంజూ శాంసన్ కెప్టెన్ కాదని అధికారికంగా వెల్లడైంది. మరోవైపు జడేజా, సామ్ కరన్‌లను వదులుకోవడంపై సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ స్పందించిన విషం తెలిసిందే

# సబల' పికిల్‌బాల్ నేషనల్స్ ఛాంపియన్‌షిప్ టైటిల్ దక్కించుకున్న తెలంగాణ

బెంగళూరులో వేదికగా ఇండియన్ పికిల్‌బాల్

పోటీలు- టైటిల్ దక్కించుకున్న తెలంగాణ




జాతీయ పికిల్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ ఛాంపియన్?గా నిలిచింది. ఆరోగ్యకర జీవనశైలి ఉత్పత్తుల సంస్థ ప్రియా 'సబల' మిల్లెట్స్' టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న ఈ పోటీల్లో శుక్రవారం పురుషుల 40o విభాగంలో తెలంగాణ ద్వయం విజేతగా నిలిచింది. కర్ణాటక జట్టును ఓడించి తెలంగాణ జోడీ టైటిల్ దక్కించుకుంది. మహిళల సింగిల్స్‌లో మహారాష్ట్రకు, అండర్ 14 బాలుర విభాగంలో గుజరాత్‌కు ట్రోఫీలు దక్కాయి. 30 ఏళ్ల మహిళల విభాగంలో కర్ణాటక జోడీ విజేతగా నిలిచింది. విజేతలకు భారత పికిల్‌బాల్ సమాఖ్య (ఐపీఏ) అధ్యక్షుడు సూర్యవీర్ సింగ్ పతకాలు అందజేశారు'సబల' స్టాల్స్ వద్ద సందడిజాతీయ పికిల్‌బాల్ టోర్నీకి స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న 'సబల మిల్లెట్స్'కు సంబంధించిన ఉత్పత్తులు క్రీడాకారులతో పాటు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. 'సబల' స్టాల్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ టోర్నీకి అతిథిగా హాజరైన కర్ణాటక రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు గుణరంజన్ శెట్టి మాట్లాడుతూ శరీరానికి సమతుల ఆరోగ్యం అందించేందుకు సబల ఉత్పత్తులు దోహదం చేస్తాయన్నారు.ఏంటీ సబల?సబల మిల్లెట్స్ "భారత్ కా సూపర్ ఫుడ్" భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న బ్రాండ్. ఇది రామోజీ గ్రూప్‌లో భాగం. ఆరోగ్యకరమైన, రుచికరమైన, ఆకర్షణీయమైన ఆహారాన్ని అందించడం దీని లక్ష్యం. శారీరకంగా, మానసికంగా రెండింటికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడాన్ని రామోజీ గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుంది. భారతీయ ఆహార పరిశ్రమలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్లలో ఒకటైన సబల, జాతీయ పికిల్‌బాల్ టోర్నీకి స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది.

# అనుష్క వచ్చింది, కానీ కోహ్లీనే రాలేదు-

# 'కాఫీ విత్ కరణ్'కు విరాట్ ఎందుకు రాలేదో తెలుసా?

'కాఫీ విత్ కరణ్'కు విరాట్‌ను ఎందుకు పిలవలేదో చెప్పేసిన కరణ్- భార్య అనుష్క చాలాసార్లు వచ్చినా, కోహ్లీ మాత్రం రాలేదు మరి!



బాలీవుడ్‌లో మోస్ట్ ఫేమస్ షో ఏదైనా ఉందంటే అది 'కాఫీ విత్ కరణ్'. ఆ 'కాఫీ కౌచ్' మీద కూర్చుని స్టార్స్ చెప్పే సీక్రెట్స్, బయటపడే లవ్ ఎఫైర్లు ఇండస్ట్రీలో ఎన్నోసార్లు పెద్ద దుమారాలే రేపాయి. దాదాపు బాలీవుడ్‌లోని చాలామంది స్టార్స్ ఈ షోకి వచ్చారు. ఇండియన్ క్రికెట్ కింగ్ విరాట్ కోహ్లీ భార్య, స్టార్ హీరోయిన్ అనుష్క శర్మ కూడా పలుమార్లు ఈ షోలో సందడి చేశారు. కానీ, దేశంలోనే అతిపెద్ద స్టార్ అయిన విరాట్ కోహ్లీ మాత్రం ఇప్పటివరకు ఆ కాఫీ కప్పును ముట్టుకోలేదు. అసలు కోహ్లీ రావడం లేదా? లేక కరణ్ పిలవడం లేదా? ఈ ప్రశ్నకు ఎట్టకేలకు కరణ్ జోహార్ స్వయంగా సమాధానం చెప్పాడు.

సానియా మీర్జా షోలో సీక్రెట్ రివీల్!సెలబ్రిటీల ఫ్యాషన్, వాళ్ల పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడటంలో కరణ్ జోహార్ ఎప్పుడూ ముందే ఉంటాడు. అలాంటి కరణ్, రీసెంట్‌గా టెన్నిస్ స్టార్ సానియా మీర్జా నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో గెస్ట్‌గా వెళ్లాడు. ఈ షోలో, తన 'కాఫీ విత్ కరణ్' ప్రయాణం గురించి, అందులోని మరపురాని, బాధాకరమైన క్షణాల గురించి పంచుకున్నాడు. ఈ క్రమంలో, సానియా "మీరు షోకి పిలవాలనుకుని, రాని సెలబ్రిటీలు ఎవరు?" అని అడిగారు. దానికి కరణ్, "రణ్?బీర్ కపూర్ గత మూడు సీజన్ల నుంచి రావడానికి 'నో' చెప్తున్నాడు, అంతకుముందు వచ్చాడు" అని చెప్పాడు.కోహ్లీని నేను ఎప్పుడూ పిలవలేదుఆ తర్వాత సానియా, "అసలు షోకి ఎప్పుడూ రాని వాళ్ల గురించి చెప్పండి" అని అడగ్గా, ఫ్యాన్స్ ఎప్పటినుంచో అడుగుతున్న విరాట్ కోహ్లీ పేరును కరణ్ ప్రస్తావించాడు. కానీ, అందరూ ఊహించిన దానికి భిన్నంగా ఒక షాకింగ్ నిజాన్ని బయటపెట్టాడు. విరాట్ కోహ్లీని నేను షోకి ఎప్పుడూ పిలవలేదు అని కరణ్ ఒప్పుకున్నాడు. దేశంలోనే అతిపెద్ద స్టార్, ఒక స్టార్ హీరోయిన్ భర్త అయిన విరాట్‌ను కరణ్ ఎందుకు పిలవలేదు? అనే ప్రశ్నకు కూడా ఆయనే సమాధానం చెప్పాడు. అయితే ఆ సమాధానం వెనుక ఒక పెద్ద కాంట్రవర్సీ ఉందట.ఆ ఇద్దరి దెబ్బ అందుకే ఆ భయం!విరాట్‌ను ఎందుకు పిలవలేదో రివీల్ చేస్తూ, "హార్దిక్ పాండ్య, కేఎల్ రాహుల్‌తో జరిగిన ఆ ఎపిసోడ్ తర్వాత, నేను ఏ క్రికెటర్‌ను పిలవకూడదని నిర్ణయించుకున్నాను. అందుకే విరాట్‌ను కూడా ఎప్పుడూ అడగలేదు" అని కరణ్ అసలు విషయం చెప్పాడు. కొన్నేళ్ల క్రితం 'కాఫీ విత్ కరణ్' షోకి వచ్చిన హార్దిక్, రాహుల్ మహిళల గురించి చేసిన కొన్ని కామెంట్స్ దేశవ్యాప్తంగా ఎంత పెద్ద దుమారం రేపాయి. ఆ ఎపిసోడ్ వల్ల వాళ్లిద్దరూ టీమ్‌కు దూరమవ్వడంతోపాటు బీసీసీఐ ఈ ఇద్దరిని మందలించింది.సేఫ్ గేమ్ ఆడిన కరణ్ఆ ఒక్క ఎపిసోడ్‌తో వచ్చిన నెగెటివిటీ, విమర్శలతో కరణ్ జోహార్ పూర్తిగా డిఫెన్స్‌లో పడిపోయాడు. ఆ దెబ్బతో, క్రికెటర్లను తన షోకి పిలిచి అనవసరమైన రిస్క్ తీసుకోవడం ఎందుకని ఫిక్స్ అయ్యాడట. చాలా మంది స్టార్స్ నా షోకి రారని నాకు ముందే అనిపించింది, అందుకే నేను వాళ్లను మొదటి నుంచీ అడగలేదు అని కూడా కరణ్ చెప్పాడు. ఈ లిస్టులోనే విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడు. అనుష్క శర్మ ఎన్నిసార్లు వచ్చినా, విరాట్‌ను మాత్రం పిలిచి, మళ్లీ ఇంకో కాంట్రవర్సీకి దారి తీయడం ఇష్టం లేక, కరణ్ ఇన్నేళ్లుగా కోహ్లీని పిలవకుండా సేఫ్ గేమ్ ఆడాడు.

# ఎవరి పర్సులో ఎంతుంది?

ఐపీఎల్ 2026లో భాగంగా ఆయా ఫ్రాంచైజీలు ఇప్పటికే రిటైన్, రిలీజ్ లిస్ట్‌ను అధికారికంగా ప్రకటించాయి.




ఈ నేపథ్యంలో ఏ ఫ్రాంచైజీల పర్సుల్లో ఎంత డబ్బు ఉంది.. ఎన్ని ఖాళీలున్నాయో తెలుసుకుందాం.ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026కి సన్నాహాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఆయా ఫ్రాంచైజీల తమ రిటైన్, రిలీజ్ లిస్ట్‌ను ప్రకటించారు. తమ జట్టును బలపర్చుకోవడానికి ఫ్రాంచైజీ ఓనర్లు తీవ్ర చర్చలు జరుపుతున్నారు. మరి ఏ టీమ్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయ్.. ఏ జట్టు ఎవరిని అట్టిపెట్టకుంది? ఏ ఫ్రాంచైజీ పర్సులో ఎంత డబ్బు ఉంది? వేలంలో ఆ డబ్బును ఎలా వాడనున్నారు? తెలుసుకుందాం అవ్వండిరిటైన్ అయింది వీరే:చెన్నై సూపర్ కింగ్స్: అన్షుల్ కాంబోజ్, గుర్జప్‌నీత్ సింగ్, జేమీ ఒవర్టన్, ఎం ఎస్ ధోనీ, ముకేశ్ చౌదరి, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్, రామకృష్ణ జోష్, సంజు శాంసన్ (ట్రేడ్), రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, శ్రేయస్ గోపాల్, ఖలీల్ అహ్మద్, ఆయుష్ మాత్రే, డేవాల్డ్ బ్రెవిస్, ఉర్విల్ పటేల్.ఢిల్లీ క్యాపిటల్స్: అభిషేక్ పొరెల్, అజయ్ మండాల్, అశుతోష్ శర్మ, అక్షర్ పటేల్, దుష్మంత చమీర, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, కుల్‌దీప్ యాదవ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, నితీశ్ రాణా (ట్రేడ్), సమీర్ రిజ్వీ, నటరాజన్, త్రిపురణ విజయ్, ట్రిస్టన్ స్టబ్స్, విప్రాజ్ నిగమ్.గుజరాత్ టైటాన్స్: అనుజ్ రావత్, గ్లెన్ ఫిలిప్స్, గుర్నూర్ సింగ్ బ్రార్, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, జోస్ బట్లర్, కగిసో రబాడ, కుమార్ కుశాగ్ర, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, అర్షద్ ఖాన్, నిషాంత్ సింధు, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్, రాహుల్ తెవాతియా, రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, షారుక్ ఖాన్, శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్.

కోల్‌కతా నైట్‌రైడర్స్: అజింక్య రహానె, అంగ్‌క్రిష్ రఘువంశీ, అనుకుల్ రాయ్, హర్షిత్ రాణా, మనీశ్ పాండే, రమణ్‌దీప్ సింగ్, రింకు సింగ్, రొవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.లఖ్‌నవూ సూపర్ జెయింట్స్: అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్, అర్జున్ తెందూల్కర్ (ట్రేడ్), అర్షిన్ కులకర్ణి, అవేశ్ ఖాన్, ఆయుష్ బదోని, ద్విగేశ్ సింగ్ రాఠీ, హిమ్మత్ సింగ్, మణిమారన్ సిద్ధార్థ్, మాథ్యూ బ్రిట్జ్కే, మయాంక్ యాదవ్, మహ్మద్ షమి, మిచెల్ మార్ష్, మోసిన్ ఖాన్, నికోలస్ పూరన్, ప్రిన్స్ యాదవ్, రిషభ్ పంత్, షాబాజ్ అహ్మద్.ముంబై ఇండియన్స్: అశ్వని కుమార్, గజానఫర్, కోర్బిన్ బాష్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే (ట్రేడ్), మిచెల్ శాంట్నర్, నమన్ ధీర్, రఘు శర్మ, రాజ్ అంగద్ భావా, రాబిన్ మింజ్, రోహిత్ శర్మ, రికెల్‌టన్, శార్దూల్ ఠాకూర్ (ట్రేడ్), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (ట్రేడ్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్.పంజాబ్ కింగ్స్: అర్ష్‌దీప్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్నూర్ పన్ను, హర్‌ప్రీత్ బ్రార్, ఫెర్గూసన్, మార్కో యాన్సెన్, మార్కస్ స్టాయినిస్, మిచెల్ ఓవెన్, ముషీర్ ఖాన్, నేహాల్ వధేరా, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, అవినాష్, శశాంక్ సింగ్, శ్రేయస్ అయ్యర్, సూర్యాంశ్ షెడ్గే, విష్ణు వినోద్, వైశాఖ్ విజయ్‌కుమార్, బార్ట్‌లెట్, యశ్ ఠాకూర్, యుజ్వేంద్ర చాహల్.రాజస్థాన్ రాయల్స్: ధ్రువ్ జురెల్, డొనావన్ ఫెరీరా (ట్రేడ్), జోఫ్రా ఆర్చర్, క్వెనా మఫాకా, ప్రిటోరియస్, నంద్రీ బర్గర్, రవీంద్ర జడేజా (ట్రేడ్), రియాన్ పరాగ్, సామ్ కరన్, సందీప్ శర్మ, హెట్‌మయర్, శుభమ్ దూబె, తుషార్ దేశ్‌పాండే, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, యుధ్వీర్ చరక్.ఆర్సీబీ: అభినందన్ సింగ్, భువనేశ్వర్ కుమార్, దేవ్‌దత్ పడిక్కల్, జాకబ్ బెథెల్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్య, నువాన్ తుషార, ఫిల్ సాల్ట్, రజత్ పాటిదార్, రసిఖ్ దార్ సలామ్, రొమారియో షెఫర్డ్, సుయాశ్ శర్మ, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, విరాట్ కోహ్లీ, యశ్ దయాళ్.సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్స్, హర్ష్ దూబె, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయ్‌దేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీశ్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, సాహ్రాన్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, జీషన్ అన్సారీ


# తిప్పేసిన జడేజా, కుల్దీప్- డే 2 కంప్లీట్

తొలి టెస్టులో ముగిసిన రెండో రోజు ఆట తిప్పేసిన భారత స్పిన్నర్లు




కోల్?కతా టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్?లో 93/7 స్కోరుతో ఉంది. దీంతో ప్రస్తుతం 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో కోర్బిన్ బాష్ (1లి), టెంబా బావుమా (29లి) ఉన్నారు. భారత్ బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లతో విజృంభించాడు. కుల్దీప్ యాదవ్ 2, అక్షర్ పటేల్ 1 వికెట్ పడగొట్టారు.బౌలింగ్?లో టెస్టులో భారత్ బ్యాటింగ్?లో విఫలమైనా, బౌలింగ్?లో అదరగొడుతోంది. రెండో రోజుకే పిచ్ మారిపోయింది. తొలి ఇన్నింగ్స్?లో పేసర్లకు సహకరించగా, రెండో ఇన్నింగ్స్?కు వచ్చేసరికి స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. దీంతో 30 పరుగుల వెనుకంజలో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా చకచకా వికెట్లు కోల్పోయింది. ర్యాన్ రికెల్టన్ (11), ఐడెన్ మార్?క్రమ్ (4), వియాన్ ముల్డార్ (11), టోని (2), ట్రిస్టన్ స్టబ్స్ (5), వెరీన్ (9), మార్కో యాన్సెన్ (13) విఫలమమయ్యారు.ఒక్క రోజే 16 వికెట్లుఈ టెస్టులో రెండో రోజే ఇరుజట్లలో కలిపి 16 వికెట్లు నేలకూలాయి. భారత్ ఓవర్?నైట్ స్కోర్ 37- 1 తో బ్యాటింగ్ ప్రారంభించగా మిగిలిన తొమ్మిది వికెట్లను రెండో సెషన్?లోనే కోల్పోయింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన సౌతాఫ్రికా వికెట్లు కూడా టపటపా పడ్డాయి. రెండో రోజు ముగిసేసరికి సఫారీ జట్టు రెండో ఇన్నింగ్స్?లోనూ 7 కీలక వికెట్లు కోల్పోయింది. అలా భారత్ 9, సౌతాఫ్రికా 7 కలిపి ఇవాళ ఒక్క రోజే 16 వికెట్లు నేలకూలాయి.తొలి ఇన్నింగ్స్?లో ఇలా!ఓవర్నైట్ స్కోర్ 37- 1తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 189 పరుగులకు ఆలౌటైంది. దీంతో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. భారత బ్యాటర్లలో ? కేఎల్ రాహుల్ (39 పరుగులు) టాప్‌స్కోరర్. వాషింగ్టన్ సుందర్ (29 పరుగులు), రిషభ్ పంత్ (27 పరుగులు), రవీంద్ర జడేజా (27) పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. గిల్ మెడ కండరాల గాయం వల్ల (4) రిటైర్డ్ ఓట్?గా క్రీజును వదిలాడు. మిగతా బ్యాటర్లు కూడా విఫలం అవ్వడంతో భారత్? భారీ స్కోర్ చేసే అవకాశం కోల్పోయింది. సౌతాఫ్రికాక బౌలర్లలో హార్మర్ 4, యాన్సెన్ 3, మహారాజ్, కార్బిన్ బాష్ చెరో 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రికా 159 రన్స్?కు కుప్పకూలింది.

# పటాకులు కాల్చేటప్పుడు ఈ 7 విషయాలు అస్సల మర్చిపోవద్దు.. లేకపోతే..



దీపావళి అనేది ఆనందాల పండుగ. కొంచెం జాగ్రత్త ఉంటే మీరు దానిని మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చే సమయంలో 7 విషయాలు తప్పక గుర్తుంచుకోవాలి. లేకపోతే సరదా కాస్త పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దీపావళి అంటే దీపాల వెలుగులు, స్వీట్లు, ముఖ్యంగా టపాసుల సందడి. ఈ దీపాల పండుగ అంటే పిల్లలకు చెప్పలేనంత సంతోషం. వారు ఉత్సాహంగా క్రాకర్లు పేల్చడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చే విషయంలో, జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం. చిన్నపాటి అజాగ్రత్త కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి ఈ దీపావళికి మీరు మీ పిల్లలతో టపాసులు కాల్చడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఖచ్చితంగా గుర్తుంచుకోవాల్సిన 7 ముఖ్యమైన భద్రతా నియమాలను ఇక్కడ తెలుసుకుందాం.

**మీరు పాటించాల్సిన 7 నియమాలు:**

పెద్దల పర్యవేక్షణ ముఖ్యం: పిల్లలను ఎప్పుడూ ఒంటరిగా టపాసులు కాల్చడానికి అనుమతించవద్దు. ఉత్సాహంలో వారు తప్పులు చేసే అవకాశం ఉన్నందున, ఎల్లప్పుడూ వారి పక్కన ఒక పెద్దవారు ఉండేలా చూసుకోండి. సరదా ఒక్కోసారి పెద్ద ప్రమాదానికి దారతీస్తుంది. సరైన ప్రదేశం: మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి లేదా బట్టలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే బాణసంచా కాల్చండి. బాల్కనీలో లేదా ఇంటి లోపల పేల్చడం చాలా ప్రమాదకరం. ఖాళీ పొలం లేదా ఖాళీ స్థలం ఉత్తమ ఎంపిక. నీరు ఇసుక: అవాంఛనీయ ప్రమాదాలను నివారించడానికి ఒక బకెట్ నిండా నీరు.. అలాగే ఇసుకను సిద్ధంగా ఉంచుకోవడం తప్పనిసరి. నిప్పురవ్వలు లేదా చిన్న మంటలు సంభవించిన వెంటనే వాటిని ఆర్పివేయడానికి ఇవి ఉపయోగపడతాయి. మంచి దుస్తులు: టపాసులు కాల్చేటప్పుడు పిల్లలకు నైలాన్ లేదా సింథటిక్ బట్టలు కాకుండా త్వరగా మంటలను అంటుకోని కాటన్ దుస్తులు, కొద్దిగా బిగుతుగా ఉండేవి ధరించండి. స్కార్ఫ్లు లేదా వదులుగా ఉండే దుస్తులు మంటలను అంటుకునే ప్రమాదం ఉంది. దూరం పాటించండి: బాణసంచా కాల్చేటప్పుడు లేదా బిగ్గరగా పేలే క్రాకర్లు కాల్చేటప్పుడు పిల్లలను ఎల్లప్పుడూ సురక్షితమైన దూరంలో ఉంచండి. చిచ్చుబుడ్లు వంటి చిన్న బాణసంచా విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. నాణ్యమైన క్రాకర్లు: చౌకైన, స్థానిక లేదా నాణ్యత లేని క్రాకర్లను కొనకుండా ఉండండి. మంచి, విశ్వసనీయ దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయండి. నాణ్యమైన క్రాకర్లు సురక్షితంగా పేలి, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిగిలిపోయిన క్రాకర్లు: పూర్తిగా కాల్చని లేదా మిగిలిపోయిన క్రాకర్లను గమనించకుండా వదిలివేయవద్దు. అవి తరువాత మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది. వాటిని నీటిలో నానబెట్టడం ద్వారా లేదా ఇసుకలో పాతిపెట్టడం ద్వారా మాత్రమే పారవేయండి. ఈ నియమాలను పాటించడం ద్వారా మీరు, మీ పిల్లలు సురక్షితంగా, సంతోషంగా దీపావళి పండుగను ఆస్వాదించవచ్చు.

# ఆపరేషన్ టైంలో డాక్టర్స్.. ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..



మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్‌లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

### ఏకాగ్రతను పెంచడం

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

### లైటింగ్ ప్రభావ నియంత్రణ

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిఫ్లెక్ట్ చేయవు.

### పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి. ఇది వైద్య సిబ్బంది వాటిని త్వరగా శుభ్రం చేయడానికి అనుమతిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### మానసిక ప్రభావాలు ఏమిటి?

రంగులు మన మనస్సుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ఆకుపచ్చ ఆరోగ్యం, శాంతి భద్రతను సూచిస్తుంది. నీలం విశ్వాసం, స్థిరత్వం, ఏకాగ్రతను సూచిస్తుంది.ఆసుపత్రి వాతావరణంలో, ఈ రంగులు వైద్యులు, రోగులకు విశ్వాసాన్ని ఇస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గిస్తాయి.

### మనం చరిత్ర సంప్రదాయాన్ని పరిశీలిస్తే..

గతంలో వైద్యులు తెల్లటి దుస్తులు ధరించేవారు. కానీ 20వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు తెలుపు రంగు కళ్ళపై ఒత్తిడిని కలిగిస్తుందని కనుగొన్నారు. ఆ తర్వాత ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులను ఉపయోగించే పద్ధతి ప్రారంభించారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి టీ తాగితే శరీరంలో జరిగేది అద్భుతమే..!











దీపావళి పండుగలో తులసికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది. తులసి పవిత్రమైనది మాత్రమే కాదు.. ఆయుర్వేదంలో దివ్యౌషధంగా పిలుస్తారు. ఆరోగ్య నిధి అని కూడా అంటారు. అందుకే ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తులసి టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చునని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తులసి టీ తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం..

తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు, బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడతాయి. తులసి టీ తాగితే చిన్న ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఈ టీ తాగడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

1 / 5

తులసి టీలో ఉండే పోషకాలు ఓవరాల్ హెల్త్‌ను మెరుగుపరుస్తాయి. తులసి టీ తాగడం వల్ల బాడీలో టాక్సిన్లు సులభంగా బయటకుపోతాయి. బాడీ క్లీన్ అవుతుంది. తులసిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. తులసి టీ తాగడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

2 / 5

తులసి టీ తాగడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. తులసి టీ తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. తులసిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. తులసి టీ తాగడం వల్ల ముడతలు తగ్గుతాయి. తులసి టీ తాగడం మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది.

3 / 5

తులసిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. తులసి టీ తాగడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. హెల్తీగా ఉండొచ్చు. తులసి టీ తాగడం వల్ల హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. హార్మోనల్ సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

4 / 5

తులసి టీ రక్తప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తులసి టీ తాగడం వల్ల రక్తపోటు కంట్రోల్ అవుతుంది. ఉదయాన్నే తులసి టీ తాగడం వల్ల మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి.

# ఔషధ గుణాల గని పారిజాతం..

## ఈ పువ్వు ఎన్ని వ్యాధులను తగ్గిస్తుందో తెలిస్తే ఖచ్చితంగా వదిలిపెట్టరు..




సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత పుష్పాలను దేవతార్చనలో మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఇది దివ్యౌమనదిగా పరిగణిస్తారు. ఈ చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని చాలా మందికి తెలియదు. దీని సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత చెట్టు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని పువ్వులను సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేదంలో పారిజాతం మొక్కకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వాత, కఫ అసమతుల్యత ఏర్పడి, ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. పారిజాత చెట్టు ఆర్థరైటిస్ చికిత్సకు దివ్యౌషధం. దీని ఆకులను ఈ చికిత్స కోసం ఉపయోగిస్తారు. ముందుగా, ఆకులను నీటిలో మరిగించి కషాయం తయారు చేస్తారు. తరువాత దానిని రోగికి నిర్ణీత మొత్తంలో (30 మి.లీ) ఇస్తారు. అదనంగా, పారిజాత ఆకుల పేస్ట్ మోకాలి, కీళ్ల నొప్పులకు అప్లై చేయటం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

పారిజాత ఆకులు యాంటీఆక్సిడెంట్లుగా, రోగనిరోధక శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. మంచి సువాసనగల ఈ తెల్లని పువ్వులు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. వాటిలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరానికి చాలా ప్రయోజనకరం. ఇంకా, పారిజాత ఆకులను రోగనిరోధక శక్తిని పెంచేదిగా ఉపయోగిస్తారు. దీని ఔషధ లక్షణాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి.

పారిజాత పువ్వుల సువాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇంకా, దాని సువాసన ఇంటి అంతటా వ్యాపించి, సానుకూల శక్తిని తెస్తుంది. ఈ మొక్క నాటిన ఏ ప్రాంతంలోనూ ప్రతికూల శక్తులు ప్రవేశించలేవని నమ్ముతారు. దీని ప్రభావం కుటుంబ సభ్యులందరి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రజాదరణ పొందిన నమ్మకం ప్రకారం, ఇది దీర్ఘాయువును కూడా తెస్తుంది.

# ఈ టిప్స్ పాటిస్తే.. మీ బైక్ మైలేజ్ ఊపు అందుకుంటుంది..




















మైలేజ్ అనేది ఆటోమొబైల్ యొక్క ముఖ్యమైన పనితీరు సూచిక, ఇది నిర్దిష్ట మొత్తంలో ఇంధనంతో ప్రయాణించగల దూరాన్ని నిర్ణయిస్తుంది. అందువల్ల, మీ బైక్ మైలేజీని మెరుగుపరచడానికి కొన్ని పద్ధతులను అనుసరించడం సాధన చేయడం తప్పనిసరి. కొత్త లేదా సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసేటప్పుడు మైలేజీ అనేది బలమైన నిర్ణయం తీసుకునే అంశం. తక్కువ మైలేజ్ బైక్ యొక్క విలువను తగ్గిస్తుంది, అది ఎంత ఖరీదైనది లేదా ఆకర్షణీయంగా ఉండవచ్చు.

మీ బైక్‌ను లిమిట్ వేగంతో నడపండి: మీ బైక్ మైలేజీని పెంచడానికి ముఖ్యమైన ప్రాథమిక పద్ధతుల్లో ఒకటి ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించడం. 30% నుండి 50% వరకు స్థిరమైన వేగంతో మీ బైక్‌ను నడపడం. స్థిరమైన వేగాన్ని నిర్వహించడం వలన మీరు అధిక మైలేజీని సాధించడంలో సహాయపడుతుంది.

1 / 8

ప్రత్యక్ష సూర్యకాంతిలో మీ వాహనాన్ని పార్కింగ్ చేయవద్దు: మీ వాహనాన్ని ప్రత్యక్షంగా, కఠినమైన సూర్యకాంతిలో ఎప్పుడూ పార్క్ చేయకండి, ఇది ఇంధనం యొక్క బాష్పీభవనానికి దారి తీస్తుంది, ఇది మైలేజీని తగ్గిస్తుంది.

2 / 8

మీ వాహనం రెడ్ సిగ్నల్ దగ్గర ఉన్నప్పుడు ఇంజిన్‌ను ఆఫ్ చేయండి: మీరు రెడ్ సిగ్నల్ వద్ద ఇరుక్కుపోయి ఉంటే లేదా ఎవరైనా వేచి ఉంటే ఇంజిన్ ఆఫ్ చేయండి. ఇంజిన్ ఆన్‌లో ఉన్నప్పటికీ నిష్క్రియ స్థితిలో బైక్ తక్కువ ఇంధనాన్ని వినియోగిస్తుంది. అయితే మీరు ఇంధన వినియోగాన్ని పూర్తిగా తొలగించవచ్చు. ఇంజిన్‌ను ఆఫ్ చేయడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయవచ్చు.

3 / 8

మంచి నాణ్యమైన ఇంధనాన్ని వాడండి: మీ బైక్ నాణ్యమైన ఇంధనంతో నింపబడిందని నిర్ధారించుకోండి. ఇది ఇంజిన్ మంచి స్థితిలో ఉందని నిర్ధారిస్తుంది మరియు దాని సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

4 / 8

టైర్ ఒత్తిడిని తనిఖీ చేయండి: మీ వాహనం యొక్క టైర్ ఒత్తిడిని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. మైలేజ్ విషయానికి వస్తే టైర్ ప్రెజర్ ముఖ్యంగా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తక్కువ టైర్ ప్రెజర్ ఇంజిన్‌పై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. మైలేజీని తగ్గిస్తుంది. అందువల్ల మీరు టైర్ ఒత్తిడిని వాంఛనీయ స్థాయిలలో నిర్వహించారని నిర్ధారించుకోండి.

5 / 8

మీ బైక్‌ను సరైన గేర్‌లో నడపండి: మీ బైక్‌ను తక్కువ గేర్‌లో ఎక్కువ వేగంతో ఎక్కువసేపు నడపవద్దు. మీరు వాంఛనీయ స్థాయిల కంటే ఎక్కువ వేగం కోసం తక్కువ గేర్‌ని ఉపయోగిస్తుంటే అది మీ ఇంధనాన్ని త్వరగా తగ్గిస్తుంది. ఒక నిర్దిష్ట వేగంతో సరైన గేర్‌ను ఉపయోగించడం వలన వాంఛనీయ ఇంధన వినియోగాన్ని నిర్ధారిస్తుంది.

6 / 8

మీ బైక్‌ను క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేసుకోండి: మీ బైక్‌ను మంచి స్థితిలో ఉంచుతుంది కాబట్టి మీ బైక్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయండి. సమయానుకూలంగా సర్వీసింగ్ ఇంజిన్ లేదా మోటార్ సైకిల్ యొక్క ఇతర సంబంధిత భాగాలలో ఏవైనా సమస్యలను గుర్తించడంలో సహాయపడుతుంది, వాటిని వెంటనే పరిష్కరించవచ్చు. సాఫీగా నడిచే బైక్ మైలేజీని పెంచడంలో మీకు సహాయపడుతుంది.

7 / 8

ఇంజిన్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి: చెడు ఇంజిన్ ఆయిల్ ఇంజిన్ పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. అలాగే మైలేజీని తగ్గిస్తుంది. కాబట్టి ఇంజిన్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. మీరు మీ ఇంజిన్‌కు సరైన ఆయిల్‌కు సంబంధించి అధీకృత సర్వీస్ సెంటర్‌తో తనిఖీ చేసి దానిని ఉపయోగించవచ్చు.